మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 06-08-2025 | సంపుటి : 14 | సంచిక :61 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 06-08-2025 | Volume :14 | Issue:61 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066

## రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ లేదు..

### మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ : కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న కామెంట్స్‌కు రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పందించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్యపెట్టడానికి కాళేశ్వరం గురించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బీఆర్ఎస్ నాయకుల మాటలను రాష్ట్ర ప్రజలు నమ్మడం లేదని పదే పదే చెప్పింది చెబుతున్నారని ఎద్దేవా చేశారు.తెలంగాణలో కక్ష సాధించేందుకు బీఆర్ఎస్ పార్టీనే లేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీ కవిత లిల్లీపుట్ అంటుంది ఆ లిల్లీపుట్ ఎవరో తనకు తెలియదని తెలిపారు. బీఆర్ఎస్‌లో ప్రముఖ నాయకుడు ఆ లిల్లీపుట్‌తో తనపై ఆరోపణలు చేపిస్తున్నారని కవిత బహిరంగంగా చెప్పిందని పేర్కొన్నారు.మంత్రి పదవులప్పుడు తాను ఒక్కసారి కూడా ఢిల్లీకి రాలేదు, మంత్రి పదవి అడగలేదని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. అయినా అధిష్టానం తనకు మంత్రి పదవి ఇచ్చిందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో మంత్రి పదవి వదులుకున్నానని గుర్తు చేశారు. రాజకీయాల్లో అన్నదమ్ముల సంబంధం అంటు ఏమి ఉండదని కీలక వ్యాఖ్యలు చేశారు. తాను సీఎం రేసులో లేనని స్పష్టం చేశారు. హై కమాండ్ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నాని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు.

## ఎన్నికల్లో మళ్లీ బ్యాలెట్ విధానాన్ని ప్రవేశపెట్టాలి: కేటీఆర్



న్యూఢిల్లీ, ఆగస్ట్ 05: ఎన్నికల్లో బ్యాలెట్ విధానాన్ని తిరిగి ప్రవేశపెట్టాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని కోరినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులతో భేటీ అనంతరం కేటీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల నుంచి పేపర్ బ్యాలెట్‌తో ఎన్నికలు నిర్వహించాలని ఈసీకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

వచ్చే సాధారణ ఎన్నికల కల్లా దేశవ్యాప్తంగా బ్యాలెట్‌తోనే ఎన్నికలు నిర్వహించాలని ఈసీని కోరినట్లు చెప్పారు. అయితే ఈవీఎంలపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. అదీకాక.. అనేక దేశాలు నేటికి బ్యాలెట్ విధానంతోనే ఎన్నికలు నిర్వహిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలపై బాండ్ పేపర్లతో ప్రజలను వంచించిందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండక పోతే ప్రజలు శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఎన్నికల సంఘానికి ఆయన సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోతే ఎన్నికైన ప్రజా ప్రతినిధుల సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇక బీహార్ ప్రత్యేక ఓటరు సవరణపై కూడా ఈ సందర్భంగా చర్చించామన్నారు. ఓటర్లను ఉద్దేశ పూర్వకంగా తీసేయలేదని ఎన్నికల సంఘం తమకు స్పష్టం చేసిందని వివరించారు.ఓటరు జాబితా

2 లో

# ట్రంప్ ద్వంద్వనీతి





పాకిస్థాన్‌కు ఆయుధాలు అమ్మేందుకు ఫ్రాన్స్, సోవియట్ యూనియన్ వంటి దేశాలు నిరాకరిస్తే, ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో కూడా పాకిస్థాన్‌కు అమెరికా ఆయుధాల సరఫరాను కొనసాగించిందని శుక్లా పార్లమెంటులో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

న్యూఢిల్లీ: రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తే ఇండియాపై ప్రస్తుతం విధిస్తున్న 25 శాతం సుంకాలను రాబోయే 24 గంటల్లో మరింత పెంచుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులు జరిపిన కొద్ది గంటలకే ట్రంప్ 'హిపోక్రసీ'ని ఇండియన్ ఆర్మీ ఎండగట్టింది. 1971 యుద్ధంలో పాకిస్థాన్‌కు అందజేసిన సాయంపై నిలదీసింది. 1954 నుంచి పాక్‌కు 2 బిలియన్ డాలర్ల విలువ చేసే ఆయుధాలను అమెరికా పంపించిందని తెలిపింది. ఇందుకు సంబంధించి 1971 ఆగస్ట్ 5న వార్తాపత్రికలో వచ్చిన క్లిప్పింగ్‌ను ఇండియన్ ఆర్మీ ఈస్ట్రన్ కమాండ్ విడుదల చేసింది.1954 నుంచి పాకిస్థాన్‌కు 2 బిలియన్ డాలర్లు విలువచేసే ఆయుధాలు సరఫరా అయ్యాయి' అనే శీర్షికతో ఈ కథనం ప్రచురితమైంది. బంగ్లాదేశ్‌లో ఇస్లామాబాద్ దురాక్రమణను నాటో దేశాలు పట్టించుకోలేదని కూడా ఆ కథనం ఆరోపించింది.అప్పటి రక్షణ ఉత్పత్తుల మంత్రి వీసీ శుక్లా పార్లమెంటులో ఈ విషయాన్ని ప్రస్తావించినట్టు కూడా ఆ కథనం పేర్కొంది. పాకిస్థాన్‌కు ఆయుధాలు అమ్మేందుకు ఫ్రాన్స్, సోవియట్ యూనియన్ వంటి దేశాలు నిరాకరిస్తే, ఉద్రిక్తతలు పెరుగుతున్న సమయంలో కూడా పాకిస్థాన్ కు అమెరికా ఆయుధాల సరఫరాను కొనసాగించిందని శుక్లా పార్లమెంటులో చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. 1971 ఘర్షణల్లో బంగ్లాదేశ్‌లో పాకిస్థాన్ చర్యలను నాటో దేశాలు పట్టించుకోలేదని మంత్రి ఆక్షేపణ తెలిపారు. అమెరికా, చైనాలు ఆకర్షణీయ ధరలకు తమ ఆయుధాలను పాక్‌కు అమ్ముకున్నారని, ఆ దేశాలు సమకూర్చిన ఆయుధాలతోనే పాకిస్థాన్ యుద్ధం చేసిందని ఆయన అన్నారు. దక్షిణాసియాలో ఉద్రిక్తతలు పెరుగుతున్న దశలో ఈ కథనం ప్రచురితమైంది. ఆ తర్వాత కొద్ది నెలలకు బంగ్లాదేశ్ స్వాతంత్ర్యానికి మద్దతుగా భారత్ నిలిచింది.

కాగా, ట్రంప్ తాజా హెచ్చరికలపై భారత్ నిశిత వ్యాఖ్యలు చేసింది. వాషింగ్టన్ ద్వంద్వ ప్రమాణాలను ఎత్తి చూపింది. ఉక్రెయిన్ యుద్ధానికి ముందు చమురు ధరలు చుక్కలనంటినప్పుడు రష్యా నుంచి దిగుమతులను అమెరికా ప్రోత్సహించిందని గుర్తుచేసింది. గ్లోబల్ మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగానే ఇండియా కొనుగోళ్లు ఉంటాయని తెలిపింది. అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థల తరహాలోనే జాతీయ ప్రయోజనాలు, ఆర్థిక భద్రతను పరిరక్షించేందుకు అవసరమైన అన్ని చర్యలను భారత్ తీసుకుంటోందని పేర్కొంది.

## ఆక్రోశం వెళ్లగక్కిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి!



కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి తన అసంతృప్తిని బహిరంగంగా వ్యక్తం చేశారు. మంత్రి పదవి రాకపోవడంపై ఆయనలో నెలకొన్న ఆవేదనను వ్యక్తపరిచారు. పదవి కోసం ఎవరినీ అడగను అని చెప్పిన రాజగోపాల్ రెడ్డి.. తాను ఎవరికాళ్లు మొక్కి పదవి తీసుకోదలచుకోలేదని, తనకు పదవులు అవసరం లేదని తెగేసి చెప్పేశారు. ఎల్బీ నగర్ నుంచి పోటీ చేసి ఉంటే నాకిప్పటికే మంత్రి పదవి వచ్చేది.. కానీ మునుగోడు ప్రజల కోసం నేను ఆ అవకాశాన్ని వదిలేశాను అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో చర్చకు కేంద్రంగా మారాయి. తన సీటును కాకుండా ప్రజల ఆకాంక్షను ఎంచుకున్నానని చెప్పిన ఆయన.. మంత్రి పదవి ఇస్తారా? ఇవ్వరా? అది వారి ఇష్టం. కానీ నేనెప్పుడూ అడగను అంటూ పార్టీ తీరుపై అసంతృప్తిని వెల్లగక్కారు.ఇక ఇటీవల ఎక్స్ వేదికగా చేసిన కొన్ని వ్యాఖ్యల్లో సీఎం రేవంత్ రెడ్డి మీద పరోక్షంగా సంచలన వ్యాఖ్యలు చేశారు రాజగోపాల్ రెడ్డి. పదేళ్లు తానే సీఎం అని ప్రకటించుకోవడం కాంగ్రెస్ విధానాలకు విరుద్ధమన్నారు. సోషల్ మీడియా జర్నలిస్టులపై సీఎం చేసిన విమర్శల్ని ఖండిస్తూ.. సోషల్ మీడియా వేదికగా తెలంగాణ ఆకాంక్షల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను గౌరవించాలని చెప్పారు. పాలకుల దృష్టికోణం మారాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.

ఇక పార్టీకి తన వంతు కృషి చేసినప్పటికీ, తనకు పదవి రాకుండా అడ్డుపడుతున్నారని అనుమానం వ్యక్తం చేసిన రాజగోపాల్ రెడ్డి.. వేరే పార్టీ నుంచి వచ్చిన వాళ్లకూ, తనకంటూ జూనియర్లకూ పదవులు ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. నేను మాత్రం ఆ పదవుల కోసం ఎవరికాళ్లు మొక్కను. నా మనస్సు దిగజార్చి బతకడం నాకెప్పటికీ నచ్చదు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సీఎం రేవంత్‌కు బలంగా మద్దతు నిలుస్తున్నా.. రాజగోపాల్ రెడ్డి మాత్రం ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. ఇటీవల జరిగిన ముఖ్యమైన కార్యక్రమాల్లో, ముఖ్యంగా ఖర్గే పర్యటన, రేవంత్ జిల్లా టూర్లలో ఆయన గైర్హాజరు కావడం వల్ల పార్టీ పట్ల ఆయన అసంతృప్తి మరింత స్పష్టంగా కనిపిస్తోంది. ఇలాంటి సమయంలో రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లోని అంతర్గత విబేదాలను స్పష్టం చేస్తున్నారు. పదవులకంటే ప్రజలే ముఖ్యం అంటూ చెప్పిన రాజగోపాల్ రెడ్డి, తనకు పదవి వస్తే మునుగోడు ప్రజలకు బాగా ఉపయోగపడుతుందని, కానీ పార్టీ అంతర్గత వ్యవహారాల వల్ల అది కుదరలేదన్న విషయాన్ని అయితే స్పష్టంగా చెప్పేశారు.

## అమిత్ షా ది గ్రేట్: బండి సంజయ్

ఇంటర్నెట్ డెస్క్: భారతదేశంలో అత్యంత ఎక్కువ కాలం కేంద్ర హోం మంత్రిగా తన పేరును చరిత్రలో లిఖించుకున్నారు అమిత్ షా అంటూ కీర్తించారు తెలంగాణ బీజేపీ సీనియర్ నేత, కేంద్ర హోం మంత్రిత్వశాఖ సహాయమంత్రి బండి సంజయ్. తన ప్రభావవంతమైన నిర్ణయాలతో, అమిత్ షా.. 2,258 రోజులు పదవిలో ఉన్నారని బండి చెప్పారు. ఆర్టికల్ 370 రద్దు మొదలు, భారతదేశ అంతర్గత భద్రతా నిర్మాణాన్ని పునర్నిర్మించడం వరకు, అమిత్ షా.. మంత్రిత్వ శాఖలో గడిపిన సమయం అసాధారణమైనదని బండి సంజయ్ అన్నారు.'అమిత్ షా గౌరవనీయ మార్గదర్శకత్వం.. గౌరవనీయ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో నేను నేర్చుకోగలిగినందుకు, పని చేయగలిగినందుకు నిజంగా అదృష్టంగా భావిస్తున్నా' అంటూ బండి సంజయ్ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పాలన అయినా లేదా గ్రౌండ్ గేమ్ అయినా, అమిత్ షా భారత రాజకీయాలపై ఆయనకున్న పట్టును ఎవరూ సరిపోల్చలేరంటూ అమిత్ షాను ఆకాశానికెత్తారు బండి సంజయ్. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు.



# పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీల ఆందోళన



ఢిల్లీ, ఆగస్టు 5 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు ఇవాళ(మంగళవారం) ఆందోళన చేపట్టారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే లోక్‌సభలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు వాయిదా తీర్మానాలు ఇచ్చారు. మరోవైపు.. కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి భారీగా చేరుకుంటున్నారు. ఇప్పటికే ఢిల్లీకి కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, పార్టీ కీలక నేతలు చేరుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడారు. చిత్తశుద్ధి ఉంటే కేంద్రప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు అడ్డుకోవద్దని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని డిమాండ్ చేశారు. ఇప్పటికే ముసాయిదాని రాష్ట్రపతికి పంపించామని స్పష్టం చేశారు మంత్రి వాకిటి శ్రీహరి. 42శాతం బీసీ రిజర్వేషన్లకు కేంద్రప్రభుత్వం ఆమోదం తెలపాలని మంత్రి వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. 50శాతం పరిమితిని ఎత్తివేయాలని కోరారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసేందుకు కార్యచరణ రూపొందించారని చెప్పుకొచ్చారు. రేపు(బుధవారం) జంతర్

2 లో

# ఆక్రోశం వెళ్లగక్కిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి!

సవరణ మంచిదే కానీ.. అందర్నీ విశ్వాసంలోకి తీసుకొని చేయాల్సి ఉందని మాజీ మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. అన్ని పార్టీలను భాగస్వామ్యం చేసి పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ చేయాలన్నారు. బూత్ లెవల్ కమిటీలతో అఖిల పక్ష కమిటీలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఓటర్లను ఎందుకు తీసేస్తున్నారానే కారణాలపై ఎన్నికల సంఘం జాబితా పెట్టాలన్నారు. దొంగ హామీలు, వాగ్దానాలతోపాటు అమలు చేయని హామీలపై సైతం ఈ సందర్భంగా ఈసీతో చర్చించామన్నారు. కారు గుర్తుని పోలిన సింబల్స్ ఉంచకూడదని ఎన్నికల సంఘాన్ని తాము కోరినట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు.

## పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీల ఆందోళన

మంతర్ వద్ద దాదాపు 20,000 వేల మందితో ఆందోళన నిర్వహిస్తున్నామని వెల్లడించారు. బీసీ రిజర్వేషన్ పట్ల కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉందని ఉద్ఘాటించారు. మైనార్టీలను అడ్డుగా చూపుతూ బీసీలకు రిజర్వేషన్లు అడ్డుకోవడం సరికాదని మంత్రి వాకిటి శ్రీహరి హితవు పలికారు.బీజేపీ ఎమ్మెల్యేలు తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు సపోర్టు చేశారని.. ఢిల్లీలో ఎందుకు మిన్నకుండిపోయారని తెలంగాణ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హైదరాబాద్‌లో కాకుండా ఢిల్లీలో ధర్నా చేయాలని సూచించారు. అసలు బీసీ రిజర్వేషన్ విషయంలో కవితకు ఏం సంబంధమని నిలదీశారు. కల్వకుంట్ల కుటుంబంలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియదని విమర్శించారు. ఈరోజు(మంగళవారం) పార్లమెంట్‌లో ఎంపీల వాయిదా తీర్మానాలు, రేపు (బుధవారం) ధర్నా, ఎల్లుండి(గురువారం) రాష్ట్రపతిని కలుస్తామని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.

## ఉప్పల్ లో రోడ్డెక్కిన జొమోటో డెలివరీ బాయ్స్




**ఉప్పల్ ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్):** గత రెండు, మూడు నెలలుగా కష్టానికి తగిన డబ్బులు రావడం లేదని, ఇచ్చే ఇన్సెంటివ్ లు కూడా ఇవ్వడం లేదని జొమోటో యాజమాన్యంపై డెలివరీ బాయ్స్ మంగళవారం ఉప్పల్ లో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12, 14గంటల డ్యూటీ చేసిన ఐదు వందల రూపాయలు రూపాయలు రావడం లేదంటూ జోమోటా డెలివరీ బాయ్స్ ఆవేదన వ్యక్తం చేశారు.డెలివరీ బాయ్స్ కి ఉండే ఇసురెన్స్ కూడా ఇవ్వడం లేదని, డెలివరీ చేస్తుండగా ప్రమాదాలకు గురైన వైద్యం కోసం ఇన్సూరెన్స్ లేని పరిస్థితి ఉందన్నారు.గత ఐదు, ఆరు సంవత్సరాలుగా జొమోటో లో పని చేస్తున్నాము. వర్షంలోను పనిచేస్తామని వర్షానికి డెలివరీ టారిఫ్ లు, డెలివరీ బాయ్స్ కి ఇవ్వాలని టారిఫ్ లు కస్టమర్ పై ఎక్కువగా వేస్తారు.వర్షంలోను డెలివరీ బాయ్స్ కి వచ్చే అధిక టారిఫ్ డబ్బులు కూడా జోమోటా యాజమాన్యమే తీసుకుంటుందని డెలివరీ బాయ్స్ ఆరోపించారు.నిరసన వ్యక్తం చేసే క్రమంలో పోలీసు కేసులు పెడతామని యాజమాన్యం బెదిరింపులకు పాల్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కష్టానికి తగిన డబ్బులు, ఇన్సెటివ్ లు, ఇన్సూరెన్స్ ఇవ్వాలని డెలివరీ బాయ్స్ డిమాండ్ చేశారు

## ప్రజల నుంచి విజ్ఞప్తులను వినతులను స్వీకరించిన మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీ



**హనుమకొండ ఆగస్టు 5 నమస్తే హైదరాబాద్** మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు వరుసగా రెండవ రోజు హనుమకొండ రామ్ నగర్ లోని తమ నివాసంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వివిధ వర్గాల ప్రజలు రాంనగర్ లోని తమ నివాసానికి చేరుకుని తమ సమస్యలను మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి విన్నవించారు. వారి సాధకబాధకాలను కొండా మురళీ సహృదయంతో విని సంబంధిత పలువురు అధికారులతో అప్పటికప్పుడే ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. మరోసారి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించినట్లు తన దృష్టికి వస్తే కఠిన చర్యలకు వెనకాడనని కొండా మురళి వారికి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
సమస్యల పరిష్కారం దిశగా అధికారుల నుంచి సరైన స్పందన లేని పక్షంలో తనకు తెలియజేయాలని వారికి సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని కొండా మురళి స్పష్టం చేశారు.

**నమస్తే హైదరాబాద్)** ఈరోజు విజయవాడ తాడేపల్లి లోని ఆంధ్ర ప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రధాన కార్యాలయంలో (మెప్మా) మిషన్ డైరెక్టర్ శ్రీయుత. తేజ్ భరత్ ఐ.ఏ.ఎస్. ని కలిసి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని జిల్లాల మెప్మా కార్యాలయాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉద్యోగ నియామకాల లలో దివ్యాంగుల రిజర్వేషన్ అమలుపరచాలని కోరిన నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్. కాలేషా వివరాలలోకి వెళితే ఆంధ్రప్రదేశ్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా పలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఉపాధి పొందుటకు బ్యాంకు లింకేజీ రుణాలను అందజేసి వారి జీవనోపాధికి తోడ్పాటు అందిస్తుంది ఇది కొంతమంది అధికారులు మహిళ స్వయం సహాయక సంఘాల గ్రూపులకు

# అమృత నగర్ తండా వాసులకి దుప్పట్లు, బిస్కెట్లు, పండ్లు ఫలహారాలు పంపిణీ చేసిన జనసేన నాయకులు : ప్రేమ కుమార్





**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):**సోమవారం కురిసిన భారీ వర్షాలకు బాలానగర్ జింకల వాడకు చెందిన అమృత నగర్ తండా వాసులు నిరాశ్రయులు లై కుటుంబాలతో సహా కె పి హెచ్ బి నాలుగవ ఫేజ్ కమిటీ హాల్ లో తలదాచుకున్నారు. వారికి జనసేన పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమకుమార్ దుప్పట్లు , పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారినా కూకట్‌పల్లి నియోజకవర్గంలో వర్షం వల్ల ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు ప్రత్యామ్నాయము లేకుండా పోయిందని, ప్రభుత్వం వెంటనే వారికి తగు పరిష్కారం చూపించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ 114 డివిజన్ ప్రెసిడెంట్ కలిగినడి ప్రసాద్ ,115 డివిజన్ ప్రెసిడెంట్ సలాది శంకర్, అంజి, పోలిబోయిన శ్రీనివాస్, దాసరి వెంకట్ , పులగం సుబ్బు, కృష్ణ , బాలు , జోతిబోస్ బిజెపి నాయకులు కుమార్ , హుస్సేన్, సులోచన తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్మిక నాయకుడు



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** గచ్చిబౌలి ఏరియా శేర్లింగంపల్లి నియోజకవర్గంలో బిల్డింగ్ సెక్యూరిటీ గార్డ్ , గరుడ ఏజెన్సీ లో పనిచేసే సెక్యూరిటీ రాజు తను పనిచేసే సమయంలో దొంగతనానికి వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ని అడ్డుకోవడం తో వారుచేసిన దాడిలో చనిపోవడం జరిగింది. గరుడ ఏజెన్సీ యాజమాన్యాన్ని రాజు కుటుంబ సభ్యులు నష్టపరిహారం కోరగా, గరుడ ఏజెన్సీ యాజమాన్యం దానిని పెడచెవిన పెట్టి నిర్లక్ష్యం వహిస్తూ ఉన్నారు. ఈ విషయాన్ని స్థానిక కార్మికుల ద్వారా ఎవరైతే మనకు న్యాయం చేస్తారని తెలుసుకొని బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవిని ఆశ్రయించిన కుటుంబ సభ్యులు తమకు న్యాయం జరగాలని కోరారు విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిగా గరుడ ఏజెన్సీ యాజమాన్యంతో మాట్లాడి సెక్యూరిటీ గార్డ్ రాజు కుటుంబానికి తగిన సాయం చేయాలని నిర్లక్ష్యం వహించద్దని యజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. కార్మిక నాయకుడు రవి విజ్ఞప్తి మేరకు రాజుకి యజమాన్యం తరపున నష్టపరిహారం(7,50,000) ఏడు లక్షల యాభై వేలు రూపాయలు. ఆ కుటుంబ సభ్యులకు ఇప్పించడం జరిగింది. రాజు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మంచి మనసుతో మానవత దృక్పథంతో మా కుటుంబానికి సహాయం చేసినందుకు రవికి వాళ్ళ బృందానికి కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అనిల్,సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్టేట్ సౌత్ జోన్ రాష్ట్ర స్థాయి 1000 మీటర్స్ మిడ్ రిలే అండర్ 16లో ప్రథమ స్థానంలో గంగారపు ప్రభుదేవ్ టీం

**ధర్మసాగర్ (నమస్తే హైదరాబాద్):** ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంగారపు శ్రీనివాస్ ఎమ్మార్పీఎస్, ప్రశాంత్ దంపతుల కుమారుడు గంగారపు ప్రభుదేవ్ 10 వ తరగతి సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఫాతిమానగర్ నుండి (%జీ.చీ.ూ% )జవహర్లలు నెహ్రూ స్టేడియం హన్మకొండలో నిర్వహించిన సౌత్ జోన్ తెలంగాణ స్టేట్ మీట్ లో 1000 మీటర్స్ రిలే అండర్ 16 సంవత్సరాల లో ప్రభుదేవ్ మరియు టీమ్ రక్షణు, సందీప్, రోహిత్, మొదటి స్థానం సంపాదించుకున్నారు. ఈ బ వ ూ వ ం త ' ం ల న ం





కొదిరిపాక సారంగపాణి ( %ఎ.ఐ. ూ. ూ% )జనరల్ సెక్రెటరీ హనుమకొండ డిస్ట్రిక్ట్ , మరియు గట్టు మహేష్ బాబు (మాజీ క్రీడా కోచ్ ) %డ%ప్రస్తుత, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుల చేతుల మీదుగా బహుమతులు తీసుకోవడం జరిగినది, త్వరలో జరగబోయే జాతీయస్థాయి పోటీలో పాల్గొననున్నాడు

# తెలంగాణ వనమహోత్సవం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

### నాచారం డివిజన్ లో నాచారం టు మల్లాపూర్ ప్రధాన రహదారిలో మొక్కలు నాటిన పరమేశ్వర్ రెడ్డి






**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్):** మాజీ సైనికులు ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, జి. కృష్ణ రెడ్డి, వి. ప్రకాష్ రెడ్డి,హెచ్. ఆర్. మోహన్,ఎం. రామ్ రెడ్డి,మామిడాల సంతోష్ రెడ్డి,బండారి రఘు, బద్రేయా,మామిడళ్ల రాజీ రెడ్డి,రమేష్ గౌడ్, నుతులకంటి రాజు, మేతు శ్రీనివాస్ రెడ్డి,జి. క్రాంతి కుమార్,మొహమ్మద్ అజీమ్ వి. శ్రీమంత్ గౌడ్,ఎన్. సునీల్ రెడ్డి, యూసుఫ్, ( ఎ ' వీ ఐ ' గౌడ్,శ్రీకాంత్,పూర్ణిమ, విజయమ్మ, పాల్గొన్నారు

# జయ నగర్ కాలనీ వరద నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తాం

## కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.



**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :**ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఉష ముళ్ళపూడి ప్రధాన రహదారి గోవింద్ హోటల్ చౌరస్తా నుండి జయ నగర్ కాలనీ వరకు డ్రైనేజీ నీరు పొంగి రోడ్ల మీద ప్రవహిస్తుందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జయ నగర్ కాలనీ కి వెళ్లి సమస్యను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యను శేరిలింగంపల్లి శాసనసభ్యులు పి.ఏ.సి చైర్మన్ అరేకపూడి గాంధీ మరియు జల మండలి అధికారులకు వివరించామని వారు కూడా సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కరిస్తామని అన్నారని తెలిపారు. ఇప్పుడు సమస్య ఉన్న గల్లీ కి డ్రైనేజీ లైన్ మంజూరై ఉంది కాబట్టి త్వరలో నూతన డ్రైనేజీ లైన్ నిర్మించి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. ప్రదానరహదారి కావడంతో వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ట్రాఫిక్ నిలిచిపోకుండా వరదనీటిని క్లియర్ చేయడం జరుగుతుందని అన్నారు. అకాల వర్షాలతో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంను గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని , జి హెచ్ ఎం సి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు.

# తెలంగాణ భవన్ లో ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎంపీ. కిరణ్ కుమార్ రెడ్డిలను కలిసిన కాంగ్రెస్ నేతలు



**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్ ):**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలో ఈ నెల 5 6 7న చేపట్టిన ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి వచ్చిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు హరికల వేణుగోపాల్, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ల తో తెలంగాణ భవన్ లో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , గడ్డం రవికుమార్ , బౌరంపేట కృష్ణ , తవిడబోయిన గిరిబాబు రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సుర్వి మురళి గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ జనరల్ సెక్రెటరీ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్లు సాధించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు.

# కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి కృతజ్ఞతలు తెలిపి వినతి పత్రం అందించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ



**వరంగల్ ఆగస్టు 5 (నమస్తే హైదరాబాద్ ):**న్యూఢిల్లీలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మంగళవారం శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ డెవలప్మెంట్ కు ఆమోదం తెలిపినందుకు వారు కేంద్ర మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధిని వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. అలాగే, పెద్ద విమానాల రాకపోకలకు వీలు కల్పించేలా అవసరమైన మౌలిక సదుపాయాలను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్ర మంత్రిని కోరారు.

ఎయిర్ పోర్టు భూసేకరణ కోసం ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం రూ.205 కోట్ల నిధులు మంజూరు చేసిందని స్పష్టం చేశారు. ఆ భూమిని విమానాశ్రయ విస్తరణ కోసం ఉచితంగా అందజేస్తుందని ఎంపీ గారు తెలియజేశారు.

మామునూరు ఎయిర్పోర్ట్ అభివృద్ధితో వరంగల్ ప్రజలకు మెరుగైన విమాన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని, పర్యాటకం, వ్యాపారంతో పాటు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని వివరించారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వరంగల్ లో విమానాశ్రయ ఏర్పాటుకు సానుకూలంగా ఉన్నట్ల తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ, మౌలిక వసతుల కల్పన భూసేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

# ఆపదలో ఉన్న ప్రతి బిఆర్ఎస్ నాయకునికి అన్ని విధాలుగా ఆదుకుంటా : ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

## –చిల్కానగర్ హనీఫ్ బాయ్ ని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల



**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్ ):** చిల్కానగర్ డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.డి. హనీఫ్ అనారోగ్యంతో ఆంధ్ర మహిళ సభ హాస్పిటల్లో చికిత్స పొంది డిశ్చార్జ్ అయిన హనీఫ్ బాయ్ ని ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అనంతరం వారితో మాట్లాడుతూ ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాల్సిందిగా తెలుపుతూ హాస్పటల్ కి ఆయన ఖర్చులు అన్నిటిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చేటట్టు ఏర్పాటు చేస్తానని, అదే విధంగా తనకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను సంప్రదించాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఏదుల్లా కొండల్ రెడ్డి, ఎండి మహమూద్,ఎండి షఫీ, ఎండి గౌస్, అబ్బు బాయ్, కోకొండ జగన్, బాలేందర్, రామాంజనేయులు, జిల్లాల ప్రవీణ్, నర్సింగ్ నేత, రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గీతా కార్మికులు చైతన్యం కావాలి-అమరులను స్మరించుకుందాం

## కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు





**కాజీపేట ఆగస్టు 5 (నమస్తే హైదరాబాద్ ):**గీతా కార్మికులు చైతన్యం కావాలని కల్లుగీతా కార్మిక సంఘంకు సేవలందించిన అమరులను స్మరించుకోవాలని కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గౌని సాంబయ్య గౌడ్, బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు కోరారు. మంగళవారం కాజీపేట శివారు ప్రాంతంలో కల్లుగీత కార్మిక సంఘం అమరుల యాది, గీతా కార్మికుల చైతన్య యాత్ర నిర్వహించారు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులు తాళ్లపల్లి నర్సయ్య గౌడ్, ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాకర్ గౌడ్ వల్లాల గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘాలకు సేవలు అందించిన జనగాని కుమారస్వామి గౌడ్, సట్ల సమ్మయ్య గౌడ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లాలో వృత్తి నిర్వహిస్తూ ప్రమాదం బారినపడి చనిపోయిన గీతా కార్మికులకు సంతాపం తెలియజేశారు అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆగస్టు 2 నుండి 18వ తేదీ వరకు సర్దార్ సర్వాయి పాపన్న వారోత్సవాలలో అమరుల యాది పేరిట గీతా కార్మిక చైతన్య యాత్రలో నిర్వహిస్తున్నామని, సేవలందించిన వారిని స్మరించుకోవాలని గీతా కార్మికులను కోరారు. గీత వృత్తిని రక్షించుకుంటూ భావితరాలకు వృత్తిని అందించాలని, కొట్లాడి సాధించుకున్న జీవో 560 ప్రకారం భూమిని సాధించుకోవాలని సూచించారు. గీతా కార్మికుల పట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆ నిర్లక్ష్యాన్ని వినడానికి ప్రత్యేక కార్మికుడు చైతన్యమై హక్కులు, బాధ్యతలను సమన్వయం చేసుకోవాలని గీతా కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు కోతి సామరాజు గౌడ్ కార్యవర్గ సభ్యులు కాసగోని రవి గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, నాగపురి రాజయ్య గౌడ్, కారంగుల రవి గౌడ్, బండి రంజిత్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్ , జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ జనగాని సాయికుమార్ గౌడ్, కాజీపేట మండల అధ్యక్ష కార్యదర్శులు మోడెం రాజేందర్ గౌడ్, గడ్డం వీరేష్ వీరాంజనేయులు గౌడ్, ఎల్కతుర్తి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్, అయినవోలు మండల అధ్యక్ష కార్యదర్శులు బత్తిని నాగరాజు గౌడ్, గట్టు కార్తీక్ గౌడ్, సీనియర్ నాయకులు గడ్డం యాదగిరి గౌడ్, కోటగిరి రాజు గౌడ్, గంగాపురం వేణు గౌడ్, బండి సతీష్ గౌడ్, ముంజ విజేందర్ గౌడ్, మాచర్ల విజయ్ గౌడ్, వివిధ గ్రామాల సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు గీత కార్మికులు పాల్గొన్నారు.

# డిల్లీ విమానాశ్రయంలో సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన కుతాడి కుమార్



**హైదరాబాద్ ఆగస్టు 5 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రేపు జరిగే ధర్నాలు పాల్గొనడానికి హైదరాబాద్ నుండి ఢిల్లీకి చేరుకున్న ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ని ఢిల్లీ విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికిన తెలంగాణ ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుతాడు కుమార్, తన వెంట బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తునా పాల్గొనడం జరిగింది.

# రామంతపూర్ ప్రభుత్వ హెూమియోపతి మెడికల్ కాలేజీ లో ఘనంగా బోనాల ఉత్సవాలు





**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్):**జే ఎస్ పి ఎస్ ప్రభుత్వ హెూమియో మెడికల్ కాలేజీ, డీకే ప్రభుత్వ. హెూమోపతిక్ హాస్పిటల్, హెూమోపతిక్ ఫార్మసీ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా బోనాల ఉత్సవాలు వైద్య సిబ్బంది, విద్యార్థులు జరుపుకున్నారు. కన్నుల పండుగగా జరిగిన బోనాల ఉత్సవాల్లో సిబ్బంది వైద్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. బోనాల సమర్పణ ఘటాల ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బోనాల ఉత్సవాల్లో రాష్ట్ర ఆయుష్ అసోసియేట్ డైరెక్టర్ పరమేష్ నాయక్, డిప్యూటీ డైరెక్టర్ స్వరూప రాణి, రంగనాయక్, శివరాం, హెూమియోపతి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్. లింగరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ పార్ధసారథి వైద్య సిబ్బంది వైద్యులు, ప్రొఫెసర్లు అన్ని విభాగాలకు చెందిన సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లింగరాజు మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆసుపత్రి దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు

# ఆరోగ్య విస్తరణ అధికారిగా భోగ ప్రకాష్ కు పదోన్నతి

- రంగారెడ్డి జిల్లాకు బదిలీ
-శ్రమశక్తి శ్రామిక శక్తి అవార్డులు అందుకున్న భోగ ప్రకాష్



**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దాదాపు రెండు దశాబ్దాల కాలం పాటు సూపర్వైజర్ గా సుదీర్ఘమైన ఆరోగ్య సేవలు అందించిన భోగ ప్రకాష్ ఆరోగ్య విస్తరణ అధికారి (హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్) గా పదోన్నతి పై రంగారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. కరోనా సమయంలో విశేష సేవలు అందించిన భోగ ప్రకాష్ ను తెలంగాణ ప్రభుత్వం శ్రమశక్తి అవార్డు, లేబర్ డిపార్ట్మెంట్ శ్రామిక శక్తి అవార్డులను ఇచ్చి ఆయనను గౌరవించింది. పదోన్నతి పై బదిలీ అయినా భోగ ప్రకాష్ ను ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది అభినందించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. అందరితో కలిసిమెలిసి ఉంటూ రెండు దశాబ్దాల పాటు పనిచేసిన ఆయనను అభినందించారు. కరోనా సమయంలో అందించిన సేవలు ఉప్పల్ ప్రజలు మరచి పోలేరని ప్రశంసించారు.



# నిరాహార దీక్ష చేస్తున్న కవితకు మద్దతు తెలిపిన బిఆర్ఎస్ నేత, ఉద్యమకారుడు వేముల చిన్న




**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్)** స్థానిక సంస్థ లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ బిల్లు సాధన కోసం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద 72 గంటలు నిరాహార దీక్ష చేపట్టిన బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దీక్ష శిబిరానికి తెలంగాణ ఉద్యమకారుడు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వేముల చిన్న, సంపత్ రావు వెళ్లి మద్దతు ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వేముల చిన్న మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కవిత చేస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. బీసీ రిజర్వేషన్లు అమలు జరిగితేనే అన్ని వర్గాల బీసీ బిడ్డలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు.

# ఫతేనగర్ డివిజన్లో పర్యటించిన ఎమ్మెల్యే

**నమస్తే హైదరాబాద్ (కూకట్ పల్లి):** మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కలిసి ఫతేనగర్ డివిజన్లో పర్యటించారు అమృత తండాలో ఉంటున్న నిరుపేదలకు అండగా ఉండాలని వర్షం వస్తే వారి పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొంతమందికి డబల్ బెడ్ రూమ్ లు కేటాయించామని ఇంకా కొంతమంది నిరుపేదలు ఉన్నారని వారిని కూడా మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కోరారు. వీరికి కైతలాపూర్ లో అందుబాటులో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని అమృత తండా ప్రాంతంలో వర్షం వచ్చినప్పుడు అక్కడ ఉన్న నాలా పొంగిపొర్లి వారి నివాసాలు నీట మునిగి వారి పరిస్థితి దుర్భరంగా మారుతుందని నిరుపేదలను ఆదుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కమిషనర్ ను కోరారు. సమస్యను పై అధికారులతో చర్చించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని ఈ సందర్భంగా కమిషనర్ అపూర్వ చౌహాన్ తెలిపారు.

# తెలంగాణ వనమహోత్సవం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

## నాచారం డివిజన్ లో నాచారం టు మల్లాపూర్ ప్రధాన రహదారిలో మొక్కలు నాటిన పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్):** మాజీ సైనికులు ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు.
ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్, జి. కృష్ణ రెడ్డి, వి. ప్రకాష్ రెడ్డి,హెచ్. ఆర్. మోహన్,ఎం. రామ్ రెడ్డి,మామిడాల సంతోష్ రెడ్డి,బండారి రఘు, బద్రేయా,మామిడక్ల రాజీ రెడ్డి,రమేష్ గౌడ్, నుతులకంటి రాజు, మేతు శ్రీనివాస్ రెడ్డి,జి. క్రాంతి కుమార్,మొహమ్మద్ అజీమ్ వి. శ్రీమంత్ గౌడ్,ఎన్. సునిల్ రెడ్డి, యూసుఫ్, ( ఎ ✓ వీ ణ ˜ గౌడ్,శ్రీకాంత్,పూర్ణిమ, విజయమ్మ, పాల్గొన్నారు

# మల్లాపూర్ లోని అమ్మవారి పలహారబండ్ల ఊరేగింపు కార్యక్రమాల్లో పాల్గొన్న నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్):** మల్లాపూర్ బోనాల పండుగ వేడుకల్లో భాగంగా మల్లాపూర్ డివిజన్ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి తేజ ఆధ్వర్యంలో, టీం బాయ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అమ్మవారి పలహార బండ్ల ఊరేగింపు కార్యక్రమాలకి గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో కమిటీ మెంబెర్స్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ లో అమ్మవారి ఊరేగింపు లో పాల్గొన్న కప్పర సాయి గౌడ్





**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్ ):** మల్లాపూర్ డివిజన్ పరిధిలో లోని వివిధ కాలనీల లో నిర్వహించిన అమ్మవారి ఊరేగిపు లో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షులు మనోహర్ వర్కింగ్ ప్రాసిడెంట్ కోయగూర బాలరాజ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుపుల జయంత్, దానజయ, రాంపలి సాయి, వినోద్ యాదవ్, గుడిసె సాయి, మధు యాదవ్, టిల్లు కాలనీ వాసులు పాల్గొన్నారు

# ఈనాడు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 11వ శాఖ ప్రారంభించిన బండి రమేష్.





**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** వినియోగదారులు నచ్చేలా సేవలందిస్తే ఏ వ్యాపారమైన అభివృద్ధి చెందుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లోని శ్రీమదుర్గ భవన్ మూసాపేట్ ఆంజనేయ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఈనాడు కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకున 11 శాఖ ను మంగళవారం బ్యాంక్ చైర్మన్ జెట్టి గోపీచంద్, మరియు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్%ఙ% ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో ప్రారంభించబడింది. రమేష్ జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్ణీత గడువు లోపల బ్యాంకు సేవలను అందించాలని సూచించారు. బ్యాంకు శాఖోపశాఖలుగా విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ కే తులసి ప్రసాద్, బ్యాంక్ మేనేజర్ చక్రవర్తి గొట్టిముక్కల వెంకటేశ్వరరావు,లక్ష్మయ్య మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్ అభివృద్ధికి రూ.5.55 కోట్ల నిధులను మంజూరు చేయించిన పరమేశ్వర్‌రెడ్డి

ం-కుషాయిగూడ మార్కెట్ అభివృద్ధికి రూ.55 లక్షల నిధులు

-శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు





**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా సర్కిల్ అభివృద్ధికి మరోసారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. వివిధ రకాల అభివృద్ధి పనులకు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి,చెర్లపల్లి ,కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,స్వర్ణరాజ్ శివమణి రూ.5.55 కోట్ల నిధులను మంజూరు చేయించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ఉప్పల్ నియోజకవర్గానికి పరమేశ్వర్‌రెడ్డి అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను రాబడుతున్నారు.

-కుషాయిగూడ మార్కెట్‌కు మంచి రోజులు

చర్లపల్లి డివిజన్‌లోని కుషాయిగూడ పాత కూరగాయల మార్కెట్‌కు మంచి రోజులు రానున్నాయి. శిథిలావస్థకు చేరిన మార్కెట్‌కు కొత్త రూపం ఇచ్చేందుకు రూ.55 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో మార్కెట్‌ను అభివృద్ధి చేయనున్నారు.

-శ్మశాన వాటికల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు

కాప్రా డివిజన్‌లోని సాయిబాబానగర్‌లోని హిందూ శ్మశాన వాటిక, ముస్లీం శ్మశానవాటిక, క్రిష్టియన్ శ్మశాన వాటిక, ఎల్లారెడ్డి గూడ, వంపుగూడలోని హిందూ శ్మశాన వాటిక, వంపుగూడ ముస్లీం శ్మశాన వాటిక, అమ్ముగూడ శ్మశాన వాటికలలో అభివృద్ధి పనులకు రూ.5 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో కనీస సౌకర్యాలు లేని మరుభూముల్లో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సింగి రెడ్డి ధన్పాల్ రెడ్డి ,సీతారామం రెడ్డి ,అంజి రెడ్డి,రాజేందర్,డివిజన్ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి,కాశెట్టి ప్రసాద్,విఠల్ నాయక్,పెద్ది నాగరాజు,పెద్ది శ్రీనివాస్,పాకాల రాజు,నాగ శేషు,నాగరాజు,పూర్ణ యాదవ్,మల్ల రెడ్డి,పవన్, మార్కెట్ అధ్యక్షులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి,రమేష్ గౌడ్ ,ఎం రాజీ రెడ్డి,బి రవి నాయక్,బి రాములు నాయక్,పుట్ట రవీందర్,సూర్యకుమార్,ఏర్వ సుధాకర్,రఘు,బెల్లం కృష్ణ,డి మహేష్,పి నర్సింహా రెడ్డి,కట్ట శ్రీనివాస్,కమ్మల్లా యాదగిరి,కొడారి సందీప్,బండారి ఆంజనేయులు,ఎం కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన హంసమ్మ మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు:



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు, దేవరుప్పుల మండలంలోని రామరాజు పల్లి గ్రామనికి చెందిన ఉప్పునుతుల హంసమ్మ సోమవారం రాత్రి మృతి చెందింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతి చెందిన హంసమ్మ ఇంటి దగ్గరికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపిన

బీసీ సెల్ మండల అధ్యక్షుడు కాడబోయిన గణేష్,రామరాజుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు పురుషోత్తం కృష్ణ.కాసరపు ధర్మ రెడ్డి. తోటకూరి పండు కృష్ణ.ఓడపెల్లి రవీందర్.సింగరాజు పల్లి గ్రామ అధ్యక్షులు కొండమల్ల రెడ్డి.రామరాజు పల్లి గ్రామ యూత్ అధ్యక్షులు ఉప్పునుతుల సురేష్.ఉప్పునుతుల అయోధ్య.బోయిని రాజు.తదితరులు పాల్గొన్నారు

# పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, ఆగస్టు 5 ( నమస్తే హైదరాబాద్ ):** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ లో 80 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ తో కలిసి మంగళవారం ప్రారంభించారు. భవాని నగర్ లో వీధి నెంబర్ 3, 4, 5 లలో 41 లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులు, స్నేహపురి కాలనీ హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు నుండి పార్కు వరకు ఐదు లక్షల రూపాయల వ్యయంతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం,

లక్షల రూపాయల వ్యయంతో వి ఎస్ టి కాలనీలోని మేఫ్లవర్ అపార్ట్మెంట్ వద్ద భూగర్భ డ్రైనేజీ నిర్మాణం,నాచారం ఎర్రకుంట లోని హిందూ స్మశాన వాటికలో 30 లక్షల రూపాయల రూపాయల వ్యయంతో స్నానాల గదులు మరియు అదనపు బర్నింగ్ ప్లాట్ ఫామ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ తో కలిసి స్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాచారం డివిజన్ అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకువచ్చి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ ఎప్పుడు ప్రజా సమస్యల గురించి తన దృష్టికి తీసుకు వచ్చిన వెంటనే సంబంధిత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి నిధులు కేటాయించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి డీజీమ్ సతీష్, ఏ ఈ. వినీత్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యువత ఉద్యోగంతో పాటు, వ్యాపారం కూడా చేయాలి. యువతను ప్రోత్సహిస్తున్న యువ నాయకుడు గాదె శివ చౌదరి.




**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి ):** మాదాపూర్ లో సోదరుడు మోరంపూడి చెన్నారావు యొక్క నూతన వ్యాపారం మొబైల్ క్యాంటీన్ %ఆ% టీ పాయింట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ యువనేత గాదె శివ చౌదరి.

మనిషి మనుగడకు నమ్మకం అనేది ముఖ్యం. నమ్మకం, విలువలతో కూడిన ఏ ఆలోచన, ఏ వ్యాపారమైన ముందడుగు వేస్తుందని తెలియజేసిన శివ చౌదరి. ఈ రోజుల్లో పెరుగుతున్న ఖర్చులను దృష్టిలో పెట్టుకొని మనిషి మనుగడకు ఉద్యోగం ఒకటే సరిపోదు, వ్యాపారం కూడా తప్పనిసరి. మనిషి 24 గంటల్లో ఎక్కువ భాగం కష్టపడటానికి ఇష్టపడాలని, యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరిన యువ నాయకుడు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నా ఎం ఎస్ ఎం ఈ ముద్ర లోన్స్ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అందించబోతున్న రాజీవ్ యువ వికాసం వంటి వంటి పథకాలు యువతను స్వయం ఉపాధి వైపు నడిపిస్తున్నాయని తెలియజేసిన యువ నాయకుడు, వ్యాపారం వైపు దృష్టి సారించిన యువతను ప్రోత్సహించిన శివ చౌదరి.

ఈ కార్యక్రమంలో నెక్కళ్లపు అన్వేష్,మోరంపూడి నరేష్, బలుసు సతీష్ , సుధీర్, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు ఎండిపోతున్నాయి

<u>ఇందిరమ్మ ఇండ్ల కోసం పక్క మండలాలకు ఇసుక తరలిస్తున్నారు</u>

<u>ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు</u>

<u>అనంతరం ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు</u>







**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్) :**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు దేవరుప్పుల మండలం గొల్లపెల్లి రాంబోజి గూడెం దేవరుప్పుల కోలుకొండ కామారెడ్డి గూడెం కడవెండి వాగుల నుంచి ఇసుక తరలించొద్దంటూ ప్రధాన చౌరస్తా నుండి భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ర్యాలీ తీసి ఎమ్మార్వో కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కోసం పక్క మండలంలోని రవాణా తరలిస్తున్నారని మండిపడ్డారు. దేవరుప్పుల మండలంలో ఉన్న గ్రామాలలో ఇసుక పర్మిషన్ రెండు మూడు తప్ప ఎక్కువగా ఇవ్వకూడదని అన్నారు. ఇసుక పర్మిషన్ అడ్డుపెట్టుకొని అక్రమంగా ఇసుక రాత్రి పగలు తేడా లేకుండా తరలిస్తున్నారని అన్నారు. ఇసుక తరలిస్తే భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్నాయని అన్నారు. వివిధ గ్రామాల్లో కరువు వినయ తాండవం చేస్తుంది. బోరు బావుల్లో నీళ్లు అడుగంటి పోవడంతో వరి పొలాలు బీటీలు పారుతున్నాయి. సాగునీటి కోసం రైతులు అప్పు సప్పు చేసి బోరుబావులను 500 ఫీట్ల వరకు వేసిన నీళ్లు రావడం లేదు. భూగర్భజలాలు అడుగంటడంతో బోర్లలో నీళ్లు తగ్గిపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. అనంతరం ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు వారిలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్ , మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రాంసింగ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త జలంధర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లూరు సోమయ్య, ఏల సుందర్ జోగు సోమనర్సయ్య, జేరిపోతుల సాయిలు , తీగల సత్యనారాయణ, వంగ అర్జున్,మైదం జోగేశ్వర్, తాటిపల్లి మహేష్, కూతాటి నరసింహులు, ఇంటి మల్లారెడ్డి, యూత్ అధ్యక్షుడు బానోత్ నవీన్, అల్లం ప్రదీప్ రెడ్డి, తీగల సత్తయ్య, గుండె రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి విద్యా ట్రస్ట్ ద్వారా 37 మంది విద్యార్థులకు రూ. 8.5 లక్షల స్కాలర్షిప్ పంపిణ

**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి)** :సోమవారం వాసవి విద్యా ట్రస్ట్ ప్రతియేటా చేపడుతున్న విద్యా ప్రోత్సాహ కార్యక్రమం కింద ఈ ఏడాది 37 మంది ప్రతిభావంతులైన విద్యార్థులకు మొత్తం రూ. 8.5 లక్షల స్కాలర్‌షిప్‌లను ఆదివారం పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపక ట్రస్టీ దుబ్బా అనిల్, చైర్మన్ కోతమాను మురళీధర్, అధ్యక్షుడు తాడేపల్లి వెంకటేశం, ఖజాంచి మాచికాంతి వెంకట్రమణ పాల్గొని చెక్కులను విద్యార్థులకు అందజేశారు. విద్యా రంగ అభివృద్ధికి, విభిన్న నేపథ్యాల నుండి వచ్చిన విద్యార్థులను ఆర్థికంగా ప్రోత్సహించేందుకు ట్రస్ట్ కట్టుబడి ఉందని నిర్వాహకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# అక్రమ ఇసుక దందాకు అడ్డగామారినబండకొత్తపల్లి

## వాల్టా చట్టానికి తూట్లు పట్టించుకోనిఅధికారులు



**గుండాల (నమస్తే హైదరాబాద్ ):**గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామంలోని బిక్కేరు వాగులో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ ఇసుక దందాకు అడ్డగా బండకొత్తపల్లి మారిందని రైతులు ఆరోపిస్తున్నారు అధికారులు కనీసం అటువైపు కూడా కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యంగా మారింది భారీ మొత్తంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తూ ఒక్క ట్రాక్టర్ లోడుకు 7000 నుండి 9000 వరకు బేరం కుదుర్చుకొని ప్రతిరోజు ఇదే తంతుగా వ్యాపారం కొనసాగిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవక పోగా భారీ మొత్తంలో ఇసుకను తోడేయడం వల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయి మూగజీవులకుసైతం కనీసం త్రాగునీటిని కూడా అందించలేకపోతున్నామని రైతులు వాపోతున్నారు . సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అక్రమ ఇసుక దందాకు చెక్ పెట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు .

# ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన ఇండియా..! ప్రపంచంలోనే టాప్ 5గా..



భారతదేశ విమానయాన రంగం వేగంగా దూసుకుపోతోంది. ప్రపంచంలో ఐదవ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా తన స్థానాన్ని పటిష్టం చేసుకుంటోంది. 2024లో భారతదేశం 241 మిలియన్ల మంది ప్రయాణికులను నిర్వహించి, అంతకుముందు సంవత్సరం కంటే 11.1 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జపాన్ వంటి అభివృద్ధి చెందిన మార్కెట్‌లను కూడా అధిగమించింది. ఈ వృద్ధికి ప్రధాన కారణం దేశీయ ప్రయాణికుల సంఖ్య భారీగా పెరగడం. దీనికి ఉదాహరణ ముంబై-ఢిల్లీ మార్గం ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే మార్గాలలో ఒకటిగా నిలిచి, దాదాపు 6 మిలియన్ల ప్రయాణికులకు సేవలు అందిస్తోంది.ప్రపంచవ్యాప్తంగా యునైటెడ్ స్టేట్స్, చైనా, యునైటెడ్ కింగ్‌డమ్, స్పెయిన్ వంటి విమానయాన దిగ్గజాలతో భారత్ పోటీపడుతోంది. తమ విస్తారమైన దేశీయ మార్కెట్ల కారణంగా అమెరికా, చైనా స్పష్టమైన ఆధిక్యతలో ఉన్నాయి. అయితే భారత్ వృద్ధి రేటు చాలా అభివృద్ధి చెందిన మార్కెట్ల కంటే ఎక్కువగా ఉంది. దేశీయ ప్రయాణాల ప్రాముఖ్యత భారతదేశంలో ఒక నిర్మాణ మార్పును సూచిస్తుంది. విమాన ప్రయాణం దేశంలోని విస్తారమైన భౌగోళిక ప్రాంతాలలో ప్రయాణించడానికి మరింత సులభంగా, ముఖ్యమైనదిగా మారుతోంది.

ఆసియా-పసిఫిక్ ప్రాంతం ప్రపంచ విమాన మార్గాలలో ఆధిపత్యం చెలాయిస్తోంది, అంతర్జాతీయ, ప్రాంతీయ అనుసంధానంలో భారతదేశం, ప్రాముఖ్యత స్పష్టంగా కనిపిస్తోంది. ప్రపంచంలో అత్యంత రద్దీగా ఉండే విమానాశ్రయ జంటలలో చాలా వరకు ఇతర ఆసియా-పసిఫిక్ దేశాలలో ఉన్నప్పటికీ, భారతదేశం, దేశీయ ప్రధాన మార్గాలు ప్రపంచ స్థాయిలో తమ ప్రాముఖ్యతను చాటుకుంటున్నాయి, ఇది మరింత అంతర్జాతీయ విస్తరణ, మెరుగైన అనుసంధానానికి వేదికగా నిలుస్తోంది.భారత్‌లో ప్రీమియం-క్లాస్ ప్రయాణం %-% ప్రపంచ ట్రెండ్‌లకు అనుగుణంగా %-% పెరుగుతోంది. కానీ ఇది మొత్తం ప్రయాణికులలో చిన్న వాటా మాత్రమే. ఇది ఎకానమీ-క్లాస్ ప్రయాణికుల పెరుగుదలను నొక్కి చెబుతుంది. ప్రాంతీయ డేటా ప్రకారం, భారతదేశం, ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో భాగంగా, ముఖ్యంగా బలమైన ప్రీమియం, ఎకానమీ వృద్ధిని చూస్తోంది, ఇది ఆర్థిక శ్రేయస్సు పెరిగే కొద్దీ ఖర్చు చేయడానికి ఎక్కువ సుముఖతను సూచిస్తుంది. విమానాల విషయానికి వస్తే, భారతదేశంలోని విమానయాన సంస్థలు తమ స్వల్ప, మధ్య-శ్రేణి కార్యకలాపాల కోసం బోయింగ్ 737 మరియు ఎయిర్‌బస్ %ూ%320 వంటి సమర్థవంతమైన, నారో-బాడీ మోడళ్లను ఎక్కువగా ఉపయోగిస్తున్నాయి. ఈ ప్రాధాన్యత భారతదేశం రూట్ నెట్‌వర్క్ అవసరాలకు సరిపోతుంది, ఇది రద్దీగా ఉండే, అధిక-ఫ్రీక్వెన్సీ నగర జంటలచే ఆధిపత్యం చెలాయిస్తుంది.

# విరుపాపురంలో తల్లిపాల వారోత్సవాలు

**నమస్తే హైదరాబాద్ :** ప్రపంచ తల్లిపాలు వారోత్సవాలు పెద్దవడుగూరు మండలంలోని విరుపాపురం అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ షాజిదా బేగం ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దవడుగూరు సూపర్వైజర్ నాగేశ్వరి మాట్లాడుతూ నవజాత శిశువుకు తల్లి అందించే పాలు, వ్యాధి నిరోధక శక్తితో పాటు, బిడ్డ సంపూర్ణ ఆరోగ్యానికి దోహదం చేస్తుందని పుట్టిన గంటలోపు బిడ్డకు తల్లి పాలు పట్టడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి గర్భిణులు, బాలింతలకు వివరించారు. అలాగే బిడ్డకు 6 నెలలు పూర్తయ్యే వరకు కేవలం తల్లి పాలు మాత్రమే తాగించాలని, ఇతర ఎలాంటి పానీయాలు పెట్టకూడదని సూచించారు. ఎక్కువగా ఆకుకూరలు తింటే ఆరోగ్యంగా ఉండడంతో పాటు లోపల పుట్టబోయే బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని తల్లి పాలు ఆవశ్యకతను తల్లులకు అవగాహన కల్పించారు. ఈ

# రిజర్వేషన్ల అమలుకై ఆగస్టు 5న సిపిఎం ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ తో ఈ నెల 5న హైదరాబాద్ ఇందిరా పార్క్ జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో జరిపిన కులగణన ఆధారంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు అసెంబ్లీలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ ల రిజర్వేషన్ల ను అడ్డు కుంటుందని ఆరోపించారు. బీసీల రిజర్వేషన్ల పై ఆర్డినెన్స్ తీసుకువచ్చి గవర్నర్ కు పంపిస్తే ఆయన కూడా జాప్యం చేస్తున్నారని అన్నారు. దీని వల్ల స్థానిక సంస్థల ఎన్నికలు ఆలస్యం అవుతూ కేంద్రం నుండి గ్రామ పంచాయతీలకు రావలసిన నిధులు రాకుండా పోతున్నాయి అని అన్నారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక, రాజస్థాన్ లాంటి బిజెపి పాలిత రాష్ట్రాలలో ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేస్తున్న బిజెపి తెలంగాణలో మాత్రం అమలుకు అడ్డు కుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో బీసీల రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ఆమోదించాలని, చట్టం చేయాలని ఆగస్టు 5న హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర మహాధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. బీసీ రిజర్వేషన్ల పై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏకపక్షంగా వ్యవ హరించ కుండా అందరినీ కలుపుకొని బిజెపి పై ఒత్తిడి తెచ్చి బీసీ రిజర్వేషన్లు అమలు చేసేందుకు ఐక్య పోరాటాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ములుకూరి గోపాల్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, కిన్నెర పోతయ్య, కక్కిరేణి సత్యనారాయణ, గుంట గాని ఏసు, సోమ గాని మల్లయ్య, జంపాల స్వరాజ్యం, చర్లపల్లి మల్లయ్య, బానోతు లచ్చిరాంనాయక్ పాల్గొన్నారు.

# చిలుకూరు కాల్వవాడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి వారికి అభిషేకాలు ఆకు పూజలు



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలోని చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని , ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేస్తూ మొక్కుబడి తో స్వామి వారి కి ప్రత్యేక ఆకు పూజలు, ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు. ఈరోజు అన్నదాతలు చండూరు వాస్తవ్యులు శ్రీ తేలుకుంట చంద్రశేఖర్ రాజకుమారి దంపతులు , వారి పిల్లలు సాయిరాం, స్రవంతి, మరియు హుజూర్ నగర్ వాస్తవ్యులు శ్రీ మల్లి పెద్ది నవీన్ నిఖిత దంపతులు వారి కుమారుడు విరాజ్ పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజను నిర్వహించారు.ఇట్టి అన్నదాతలు వారి. స్వామి వారి కి ప్రత్యేకంగా ఆకు పూజలు నిర్వహించారు. తదనంతరం మధ్యాహ్నం



భక్తులు కు స్వామి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. దేవాలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం ప్రసాదం కార్యక్రమం లో ఆలయం కమిటీ ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు బొబ్బా.సమ్మిరెడ్డి, కట్టెకోల చంద్రయ్య, వీరభద్రం, శ్రీనివాస్ రావు, గోపయ్య, కోల వెంకటమ్మ, పాల్గొన్నారు. రోజా భవాని, మంగమ్మ,పద్మ, లావణ్య, వారి స్వహస్తాలతో అన్నప్రసాదాన్ని సిద్ధం చేసి అందజేశారు.. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఇట్టి కార్యక్రమం లో చిలుకూరు గ్రామస్థులు, కోదాడ, హుజూర్ నగర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఆలయం సంప్రదాయం ప్రకారం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య, సహాయ అర్చకులు శ్రీరామ్ ఆచార్య , స్వామి వారి ఆశీస్సులు తో మెమెంటో తో సత్కరించి అందజేశారు.

# కమిషన్లు, విచారణ ల పేరుతో ప్రజల దృష్టి మళ్లిస్తున్నారు-

## బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్

**నమస్తే హైదరాబాద్ :** నల్గొండ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడారు

కాళేశ్వరం పై హరీష్ రావు పవర్ పాయింట్ ప్రజెంషన్ లో చాలా స్పష్టంగా కాంగ్రెస్ కుట్రలను ఎండగట్టారు.

కెసిఆర్, హరీష్ రావు లపై పెద్ద ఎత్తున కుట్రలు చేస్తున్నారూ.

ఎదో ఒక కారణం పేరుతో జైల్లో వేయాలని రేవంత్ భావిస్తున్నాడు

కేంద్రంలోని బీజేపీ సర్కార్ తో కుమ్మక్కు అయి రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతున్నారు.

కాంగ్రెస్ అధికారలోకి వచ్చిన నాటి నుంచి రకరకాల కమిషన్లు వేశారు.

కానీ ఏదీ తెల్చలేక పోయారు.

దీనితో కాళేశ్వరం పేరుతో కమిషన్ అని వేశారు.

కానీ సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చి దిద్దేందుకు కెసిఆర్ ప్రాజెక్టు లు చేపట్టారు.

అన్ని అనుమతులతో గోదావరి పై బ్యారేజ్ లు నిర్మాణం చేసారూ.

అతి తక్కువ ఖర్చు తో కాళేశ్వరం పూర్తి చేసారు.

లక్షలాది ఎకరాలకు సాగునీళ్లు ఇచ్చారు. సూర్యాపేట వరకు సాగు నీరు పారించారు.

కానీ రేవంత్ రెడ్డి రెండేళ్ల ల్లో ఇప్పటికి చేసిందేమీ లేదు.



గత ప్రభుత్వ పథకాలపై కమిషన్లు, విచారణ ల పేరుతో ప్రజల దృష్టి మళ్లీస్తున్నారు.

ఇక్కడి నుంచి కమీషన్లు ఢిల్లీకి పంపడంలో మీరు బిజీ అయ్యారు.

కాళేశ్వరంపై నిన్న కమిషన్ రిపోర్ట్ కూడా ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉంది పూర్తి అబద్దాలు చెప్పారు.

ఈ కార్యక్రమంలో

శాసనమండలి సభ్యులు కోటిరెడ్డి,

మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, ప్రభాకర్ రెడ్డి, నోముల భగత్, కంచర్ల కృష్ణారెడ్డి, సైదిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# ఇది భారతదేశంలోనే అత్యంత శీతల ఎడారి.. ఇక్కడి ప్రకృతి అందాలు చూస్తే మతిపోతుంది..

ఎడారులు వేడిగా, పొడి వాతావరణం, ఇసుకతో నిండి ఉంటాయని మనందరికీ తెలుసు. కానీ ప్రపంచంలోనే అత్యంత శీతలమైన ఎడారి ఒకటి ఉందని మీకు తెలుసా..? ఈ రోజు మనం ప్రపంచంలోని అత్యంత శీతల ఎడారి గురించి ఇక్కడ తెలుసుకుందాం.. దీనిని చల్లని ఎడారి అని కూడా పిలుస్తారు. ఈ ఎడారి పేరు లడఖ్. ఇక్కడ ఉష్ణోగ్రత -30 వరకు తగ్గుతుంది. ఈ చల్లని ఎడారి హిమాలయాలలో ఉంది. ఎత్తైన పర్వతాలు, లోయలు కూడా ఉన్నాయి. లడఖ్‌లో శీతాకాలం చాలా పొడవుగా ఉంటుంది. ఇక్కడ ఉష్ణోగ్రత చాలా తక్కువగా ఉంటుంది. లడఖ్‌లో చాలా హిమానీనదాలు ఉన్నాయి. నుబ్రా హిమానీనదం కూడా ఇందులో ఒకటి.భూమిపై అత్యంత అద్భుతమైన ప్రదేశాలలో ఒకటి లడఖ్. ఇది దాని పొడవైన, విశాలమైన మైదానాలు, మంచుతో కప్పబడిన ఏట వాలు ప్రాంతాలకు గుర్తింపు పొందింది. చల్లటి ఎడారిగా పిలువబడే లడఖ్, జమ్మూ- కాశ్మీర్ తూర్పు సరిహద్దులో విస్తారమైన హిమాలయాలలో ఉంది. ఈ ప్రాంతం గుండా ప్రవహించే అనేక నదులలో సింధు నది అత్యంత ముఖ్యమైనది. ఈ నదులు విస్తృతమైన లోయలను సృష్టిస్తాయి. లడఖ్‌లో కనిపించే అనేక హిమానీనదాలలో నుబ్రా హిమానీనదం ఒకటి. ఉత్తరాన కారకోరం శ్రేణి మరియు దక్షిణాన జంస్కర్ పర్వతాలు లడఖ్‌ను చుట్టుముట్టాయి. దాని అధిక ఎత్తుతో సహా అనేక కారణాల వల్ల లడఖ్ అత్యంత శీతల ఎడారి. ఇక్కడ గాలి చాలా సన్నగా ఉండటం వల్ల సూర్యుని వేడిని హాయిగా అనుభవించవచ్చు. వేసవి ఉష్ణోగ్రతలు పగటిపూట సున్నా డిగ్రీల కంటే ఎక్కువ నుండి రాత్రిపూట మైనస్ -30 డిగ్రీల వరకు ఉంటాయి. శీతాకాలంలో ఉష్ణోగ్రత -40 డిగ్రీల వరకు ఉంటుంది. బలమైన హిమాలయ ప్రభావం కారణంగా, ఈ ప్రాంతంలో అత్యల్ప వర్షపాతం కూడా ఉంటుంది, దీని వలన లడఖ్ చల్లని ఎడారిగా మారింది.

# ఎన్ఆర్ఈజీస్ సిబ్బందికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం



**నమస్తే హైదరాబాద్ :** పెదకూరపాడు నియోజకవర్గంలోని అచ్చంపేట, అమరావతి, బెల్లంకొండ, క్రోసూరు మరియు పెదకూరపాడు మండలాల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బందికి ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు, జూనియర్ అసిస్టెంట్లకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, బి ఎఫ్ టి మరియు ఫీల్డ్ అసిస్టెంట్లకు క్రోసూరు జడ్పీ హైస్కూల్లో మీటింగ్ హాల్ లో ఒకరోజు రం శ్రేణి మరియు దక్షిణాన జంస్కర్ పర్వతాలు లడఖ్‌ను చుట్టుముట్టాయి. దాని అధిక ఎత్తుతో సహా అనేక కారణాల వల్ల లడఖ్ అత్యంత శీతల ఎడారి. ఇక్కడ గాలి చాలా సన్నగా ఉండటం వశిక్షణ కార్యక్రమం నిర్వహించారు అన్ని శాఖల సిబ్బంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు ఈ శిక్షణ కార్యక్రమములో జియో టాకింగ్, జియో ఫెన్సింగ్, మొబైల్ యాప్ అంశాల మీద శిక్షణ నిర్వహించారుఈ శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో జి రవికుమార్ ప్రారంబించారు డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ ఫైనాన్స్ మరియు మేనేజర్ హీరాలాల్, పి. వెంకట నారాయణ సత్తెనపల్లి ఇంచార్జి ఏ పిడి , డిఆర్పీలు రమణ మూర్తి జేఈ, హరిత ఇసి, టిఏ, లు వెంకట స్వామి, చిరంజీవి ఏపీవో బి. వెంకటేశ్వరరావు మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొనారు

# ఓకే గూటిలో నలుగురు ....

ఇప్పుడు మాత్రం ఆ నలుగురి రూటు సపరేటు.....
సీనియర్ జూనియర్ విభాగాల్లోనే నాలుగు బ్యాచిల వైరం....
పై నాయకుల వ్యవహారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు....
ఈ దెబ్బకు రానున్న స్థానిక ఎన్నికలలో తప్పదు ఓటమి అంటూ భారీగా ప్రచారం దీనికి కారణం కష్టపడ్డ వారిని వదిలేసి కష్టపడని వారికి ప్రియారిటి ఇస్తున్నారు అంటున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు....









**నమస్తే హైదరాబాద్ :** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలో. స్థానిక ఎన్నికల సందర్భంగా రోజు రోజుకి ఒక కొత్త కోణంలో కొత్త కొత్త అంశాలు వెలుగులోనికి వస్తున్నాయి. కలిసికట్టుగా కష్టపడి పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకున్నారు. కానీ కష్టపడ్డ వాళ్ళు ఒక వర్గం కష్టపడని వాళ్ళు ఒక వర్గం అధికారంలోకి వచ్చాక పార్టీకి పని చేయవలసిన ఒక వ్యక్తి ఒక వర్గం మరో వ్యక్తి పార్టీ కార్యక్రమాలకు పార్టీ పనులకు దూరంగా ఉండటం. మరొక వ్యక్తి ఏ సంబంధం లేకుండా అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్న వైనం ఏది ఏమైనా ఒక కుటుంబంలో నాలుగు వర్గాలుగా చీలిపోవడం పార్టీ శ్రేణుల్లోనూ పార్టీ కార్యకర్తల్లోనూ ఎటు తోచని పరిస్థితి కార్యక్రమాలకు అభివృద్ధి పనులకు మమ్మల్ని దూరంగా పెడుతున్నారు. అనే అంశం. ఒకవైతే సంబంధం లేని వాళ్లను నెత్తిన కూర్చుని పెట్టి అనేది మరొక అంశం. పార్టీకి లోబడి సిద్ధాంతాలను పాటిస్తూ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వాళ్లను గుర్తించడం లేదని మరో కాంగ్రెస్ సభ్యులు అంటున్నారు. పార్టీలోనే అసంతృప్తితో అంతర్గతంలోకి వెళ్లారు . కొంతమంది అయితే ఏకంగా కష్టపడి పనిచేసాము . కానీ గుర్తింపు ఇప్పుడు రాలేదు అని బాధ పడుతున్నారు. కష్టపడ్డ వాళ్లను గుర్తించడంలో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే ఎందుకు కలుపుకొని పోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన కార్యకర్తలు శ్రేణులు. మరొకరైతే కార్యక్రమాలకు హాజరు కాకుండా అసలు పిలుస్తున్నారా లేదా ఫ్లెక్సీ లలో కూడా ఫోటో కనిపించట్లేదు అని రావడంలేదని లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి. అందుకోసమే ఆయన స్వచ్ఛంద కార్యక్రమాలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాడు అని తీవ్రంగా చర్చిస్తున్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రభావం పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అంటూ కాంగ్రెస్ శ్రేణుల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో ఇది ఇలా ఉండగానే మరో సీనియర్ నాయకుడు అన్నిట్లలో హాజరవుతారు ఆయన ఉంటే వేము రాము అని పార్టీకి సంబంధించిన నియోజకవర్గంలో సీనియర్ నాయకులు జూనియర్ నాయకులు ఎడ మొకం పెడ ముఖం పెట్టుకొని వెళ్తున్నారు. మరొకరు రూటే సపరేటు . ఇచ్చిన పదవిలోనే సర్దిద్దుకొని కానీ ముందుకు వెళ్తున్నాడు. కొన్ని కొన్ని సందర్భాలలో అక్కడక్కడ గుర్తించడం లేదు అని ఎమ్మెల్యే కోసమే అడ్జస్ట్మెంట్ అయి ముందుకు వెళుతున్నాను అని ఆయన శ్రేయోభిలాషులు కార్యకర్తలు కోడై కోస్తున్నారు. మరొకరు అయితే ఎక్కడ ఎదుగుతాడో అనే విషయం గమనించి ముందుగా పదవిని అప్పజెప్పి చేతులు దులుపుకున్నారు. ఏది ఏమైనా అందరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలిపించుకోవడం కోసం పార్టీ సిద్ధాంతాల కోసం కష్టపడి పని చేశారు .తెచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన కూడా కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ నేతలకు గౌరవం దక్కడం లేదని అందుకోసమే పార్టీ శ్రేణుల్లో ముందు వెనక ఎడమ కుడి అనే విధంగా దిక్కులు చూస్తున్నారు. కొందరు అయితే పార్టీ మారే అవకాశాలు కూడా లేకపోలేదు . మరికొందరైతే పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటాము అంటున్నారు. మరి ఇన్ని జరుగుతున్న ఎమ్మెల్యే కు ఈ విషయాలు తెలుసా లేదా కూడా అని ఆశ్చర్యపోతున్నారు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు. తగిన మర్యాద దొరకడం లేదు అని కొందరు పార్టీ కార్యక్రమాలకు హాజరు కావడం లేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పార్టీ శ్రేణులు. ప్రస్తుతం స్థానిక ఎన్నికల్లో గట్టి పోటీ ఎదుర్కొనాలి అంటే కలిసికట్టుగా ఉంటేనే పార్టీ దృఢంగా ఉంటుంది. పైగా స్థానిక ఎన్నికలు జడ్పిటిసి ఎన్నికలు మున్సిపాలిటీ ఎన్నికలు. కోసం ఇతర పార్టీలు కూడా గట్టి పోటీ ఇవ్వనున్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ గెలుపు కావాలి అంటే ఒక గూటికి లో ఉన్న నాలుగు వర్గాలుగా చెలిపోవడం కంటే నలుగురు కలిస్తేనే గెలుపు అవుతుంది .అని కాంగ్రెస్ పార్టీ విశ్లేషకులు అంటున్నారు. ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్యే స్థానిక ఎన్నికల్లో. ఇతర ఎన్నికల్లో అందర్నీ కలుపుకొని పోతేనే ఈజీగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటున్నారు. కొందరికే ప్రియార్టీ ఇస్తున్నారు అందరికీ ఇవ్వడం లేదని ఆరోపణలో కూడా వస్తున్నాయి. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి. ఈ ఎన్నికల్లో కూడా అన్ని నియోజకవర్గాల్లో గెలుపు రావాలి అంటే కలిసికట్టుగా ఉంటేనే గెలుపు సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు అంటున్నారు. అలాగే ముందుకు వెళ్తాము అంటే తప్పకుండా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నియోజకవర్గంలో సమయం చేసి అందరితో మాట్లాడితే బాగుంటుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు అంటున్నారు. ఏది ఏమైనా కల్వకుర్తి అంటేనే ఒక సెన్సేషనల్ కల్వకుర్తి పట్టణానికి ఘనత ఉంది ఈ ఘనత ఈ స్థానిక ఎన్నికల్లో ఏం జరుగుతుందో అంత ఆత్రుతగా చూస్తున్నారు .పార్టీ గెలవాలి అంటే సమనయంతోపాటు అందరిని కలుపుకుపోయే సమ్మర్థత సర్దుకొని పోతేనే గెలుపు సాధ్యం అని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అంటున్నారు. లేనియెడల ఓటమి తప్పదు అంటున్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే స్పందించి పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి ఒక్కరిని కలుపుకొని ముందుకు వెళ్తారా లేదా. అనే విషయం చర్చగా మారింది కల్వకుర్తి నియోజకవర్గలో. ఏం జరుగుతుందో వేచి చూడవలసిన అవసరం ఎంతైనా ఉంది అని కల్వకుర్తి నియోజకవర్గం ప్రజలు అంటున్నారు.

## కోదాడ,హుజూర్ నగర్ నియోజకవర్గాలలో అభివృద్ధి కార్యక్రమాల పై సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి,







**నమస్తే హైదరాబాద్ :**కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాలలో పలు అభివృద్ధి పనులపై అధికారులతో హైదరాబాద్ లోని రాజేంద్రనగర్ ప్రొఫెసర్ జయశంకర్ యూనివర్సిటీ ఆడిటోరియం నందు కోదాడ శాసన సభ్యురాలు యన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్లకుంట లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 4460 ఎకరాలకు 47.64 కోట్ల రూపాయలతో పాలేరు వాగు పై నిర్మించటం జరుగుతుందని తెలిపారు.రాజీవ్ శాంతి నగర్ లిఫ్ట్ ఇరిగేషన్ ని 54.03 కోట్ల రూపాయలతో 5000 ఎకరాలకి పాలేరు వాగు ద్వారా అందించటం జరుగుతుందని తెలిపారు.ఆర్ 9 లిఫ్ట్ ఇరిగేషన్ మునగాల, నడిగూడెం మండలాలకి చెందిన 3500 ఎకరాలకి 8.45 కోట్లతో నిర్మించటం జరుగుతుందని అన్నారు.మోతే లిఫ్ట్ ఇరిగేషన్ ని 244 కోట్ల రూపాయలతో 45,736 ఎకరాలకి 4.5 టి ఎం సి ల నీరు సరఫరా చేయటం జరుగుతుందని తెలిపారు.పులిచింతల వెనుక జలాలు ని ఉపయోగించుకొని ముక్త్యాల బ్రాంచ్ కెనాల్ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం మండలాల్లో 1450 కోట్ల రూపాయలతో 53000 ఎకరాలకి నీరు అందించటం జరుగుతుందని ఇప్పటికే 188.32 ఎకరాలకి భూ సేకరణ చేసి నష్ట పరిహారం అందించటం జరిగిందని జూలై 2026 నాటికి పూర్తి చేయాలని, పైపుల నిర్మాణం లో నాణ్యత పాటించాలని కాంట్రాక్టర్ ని ఆదేశించారు.పాలకీడు మండలం లో జవహర్ జానపహాడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 10,000 ఎకరాలకి 302.20 కోట్లతో డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.కోమటికుంట, గుండ్లపహాడ్ చెరువులకి నీరు వచ్చేలా కాలువ ఏర్పాటు కి పరిశీలించాలని అధికారులకి సూచించారు,బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 2041 ఎకరాలకి 26.02 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని జానపాడు, బెట్టే తండా లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణం పూర్తి ఐతే శాశ్వతంగా నీరు అందించి పాలకీడు మండలం సస్యశ్యామలం అవుతుందని అన్నారు.నక్కగూడెం లిఫ్ట్ ఇరిగేషన్ 3200 ఎకరాలకి నీరు అందించేందుకు 31 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పులి చింతల ద్వారా విద్యుత్ తయారీ చేసిన నీటి ద్వారా రాజీవ్ గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మేళ్లచెర్వు, కోదాడ, చిలుకూరు, చింతలపాలెం మండలాలకి చెందిన 14100 ఎకరాలకు 320 కోట్ల తో నిర్మించటం జరుగుతుందని తెలిపారు.

మహంకాళిగూడెం, మంచ్య తండా ఎత్తి పోతల పథకాలకి మరమ్మతులు చేపించాలని అధికారులని ఆదేశించారు.బూరుగడ్డ చెరువు సర్వే చేసి కబ్జాలో ఉన్న వారిని తొలగించి సరిహద్దులు గుర్తించాలని తెలిపారు.తక్కువ ఖర్చు తో ఎక్కువ ఆయకట్టు సాగులోకి తెచ్చేందుకు స్మాల్, మీడియం లిఫ్ట్ ఇరిగేషన్ లు నిర్మిస్తున్నామని రైతుల నుండి సేకరించిన భూములకి నష్ట పరిహారం ఇస్తామని ,పైపులు భూమి లోపటి నుంచి వేసి పైన సాగు చేసుకోవచ్చు అని భూ సేకరణ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు రైతులను ఒప్పించాలని ఆదేశించారు.

కోదాడ, హుజుర్ నగర్ లలో ఆధునికరణ బస్టాండ్ లకి పంద్రాగస్ట్ రోజున శంకుస్థాపన....కోదాడ బస్ స్టాండ్ ని ఆధునికరణ బస్ స్టాండ్ గా నిర్మించుటకి 16.89 కోట్లు, హుజూర్ నగర్ నందు బస్ స్టాండ్ కొరకు 3.52 కోట్లతో మంజూరు చేశామని ఆగస్టు 15 రోజు కోదాడ, హుజూర్ నగర్ ఆధునికరణ బస్ స్టాండ్లకి శంకుస్థాపన చేస్తామని అధికారులు ఏర్పాటు చేయాలని 6 నెలల లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రయాణికులకి మెరుగైన సౌకర్యాలు అందిస్తూ,పార్కింగ్, కాంటీన్, ఏ సి వెయిటింగ్ హాల్, పిడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి ఏర్పాటు చేయాలని మున్సిపల్ అధికారులకి ఆదేశించారు.

గరిడేపల్లి, నేరేడుచర్ల, మేళ్లచెరువు బస్టాండ్ లలో పరి శుభ్రం చేసి టాయిలెట్స్ నిర్మించాలని కోదాడ- జానపాడు వయా మఠంపల్లి, నేరేడుచర్ల నుండి జానపాడు, చెన్నాయి పాలెం,యాత వాకిళ్ల, గానుగబండ, మోతే మండలం సిరికొండ లకి, కాపుగల్లు, యర్రవరం బస్సు ఏర్పాటు చేయాలని కాలేజీ విద్యార్థులు, బస్సు లు ఇబ్బంది పడుతున్నారని పలువురు సూచించగా మంత్రి కోదాడ డిపో కి ఎక్కువ బస్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

గడ్డిపల్లి, చిలుకూరు

యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేయాలి....

హుజుర్నగర్ నియోజకవర్గం లో 315.10 కోట్లతో 16 రోడ్ల పనులు 407.4 కి మి లు నిర్మిస్తున్నామని, 46.70 కోట్లతో 6 బ్రిడ్జి లు నిర్మిస్తున్నామని,హుజూర్ నగర్ లో 8 కోట్లతో ఆర్ %ఙ% బి గెస్ట్ హౌజ్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 20.44 కోట్లతో 10 రకాల పనులు నిర్మిస్తున్నామని, పాలకీడు, చింతలపాలెం లో ప్రభుత్వ కార్యాలయాలు అలాగే కోదాడ నియోజకవర్గం లో 228.40 కోట్లతో 14 రోడ్ల పనులు 272 కి మి లు నిర్మిస్తున్నామని, 8 కోట్లతో మునగాల కొక్కిరేని బ్రిడ్జినిర్మిస్తున్నామని, అనంతగిరి లో 43 కోట్లతో 3 బిల్డింగ్స్ నిర్మిస్తున్నామని,డి ఎం ఎఫ్ టి 6 పనులును 12.97 కోట్లతో నిర్మిస్తున్నామని, కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తున్నామని ఎస్ ఈ సీతారామయ్యఎస్ ఈ సీతారామయ్య వివరించారు.

గడ్డిపల్లి, చిలుకూరు

యంగ్ ఇండియా రెసిడెన్సీ యల్ పాఠశాలకి రోడ్లకి అధిక ప్రాధాన్యతనిస్తూ పూర్తి చేస్తేనే పాఠశాల పనులు వేగంగా పూర్తి చేయుటకి అవకాశం ఉంటుందనిఅలాగే సాలర్జాంగ్ పేటలో ఈద్గా, కమ్యూనిటీ హాల్ త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు

## ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

భూత్పూర్, ఆగస్టు 5 : రైతులు ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యం ఇస్తూ.. ఆర్థికంగా బలోపేతం కావాలని కలెక్టర్ విజయేందిర బోయి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని తాటిపర్తిలో రైతులు సాగు చేస్తున్న ఆయిల్‌పామ్ తోటలను పరిశీలించారు. అదే గ్రామానికి చెందిన మహిళా రైతు మంజుల ఐదెకరాల్లో సాగు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి, మాట్లాడారు. ఇప్పటి వరకు 29 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ గెలలను కోసి విక్రయించగా, రూ.4.32 లక్షల ఆదాయం వచ్చిందని మహిళా రైతు కలెక్టర్‌కు వివరించారు. ఈ ఆయిల్ గెలలను ఫ్రీయూనిట్ కంపెని వారు ప్రభుత్వం నిర్దేశించిన ధరకు రైతుల వద్ద కొనుగోలు చేసి సత్వరమే డబ్బులు అందిస్తారని కలెక్టర్ అన్నారు. అక్కడికి వచ్చిన హస్నాపూర్ గ్రామానికి చెందిన ఆయిల్ పామ్ తోటలను సాగు చేస్తున్న రైతులు శేఖర్‌రెడ్డి, నర్సిహ్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డితో కలెక్టర్ మాట్లాడారు. అదే గ్రామానికి చెందిన రైతు ఎగ్గని నర్సిములు 25 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తున్నట్లుగా కలెక్టర్‌కు వివరించారు. అక్కడి నుంచి కొత్తమొలర్గ గ్రామ శివారులో రైతు చింతకాయల రాములు తోటను కలెక్టర్ సందర్శించారు. ఆయిల్ పామ్ తోటలను సాగు చేయడానికి ప్రభుత్వం రూ.50 వేలు అందించడం జరుగుతుందన్నారు. 4 సంవత్సరాల పాటు మొక్కల పెంపకానికి రూ.11 వేలు, డ్రిప్ పరికాలకు రూ.21 వేలు, మేయిటెన్స్ కోసం ఎకరాకు రూ.16.800 అందిస్తుందని కలెక్టర్ రైతులకు వివరించారు. జిల్లా వ్యాప్తంగా 4298 ఎకరాల్లో రైతులు ఆయిల్ పామ్ సాగు చేస్తున్నారన్నారు. అయితే జిల్లా వ్యాప్తంగా 39 మంది రైతులు 255 ఎకరాల్లో దాదాపు 500 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ గెలలు ఉత్పత్తి అయినట్లుగా జిల్లా ఉద్యాన శాఖ అధికారులు వేణుగోపాల్, అనిల్‌కుమార్ వివరించారు. అధికారులు స్వప్న, ఫ్రీయూనిట్ ఆయిల్ పామ్ కంపెని జోనల్ మేనేజర్ రాకేష్, జిల్లా మేనేజర్ బాలరాజు పాల్గొన్నారు.

ఉదండాపూర్ నిర్వాసితులకు వసతులు కల్పించాలి మహబూబ్‌నగర్ కలెక్టరేట్ : ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్లలో వసతులు కల్పించాలని కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వేల్యాండ్ రికార్డ్స్, మిషన్‌భగీరథ, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. ఉ ందడాపూర్ రిజర్వాయర్ కింద వల్లూర్, తుమ్మకుంటతండా, రేగడిగడ్డతండా, చిన్నగుంటతండా, శానుతండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇళ్లు కోల్పోయిన నిర్వాసిత కుంటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికీ పునరావాసం కింద 300 గజాల స్థలం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లను, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్‌ట్యాంక్, మిషన్‌భగీరథ పైపులు వంటి మౌలిక వసతులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ నరసింహారెడ్డి, ఆర్డీవో నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

# సినిమా



## విడుదలకు ముందే వివాదాలు

భారతదేశంలోని అతిపెద్ద స్వదేశీ ప్లాట్‌ఫారమ్ అయిన 2025లో మరో సూపర్‌హిట్ ప్రీమియర్‌తో ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. సంక్రాంతికి వస్తున్నం, రాబిన్‌హుడ్, భైరవం వంటి వరుస తెలుగు సూపర్‌హిట్‌లను అందించిన తర్వాత తెలుగు ఇప్పుడు మరో అద్భుతమైన సినిమాను అందించబోతోంది. విమర్శకుల ప్రశంసలు పొందిన మాలీవుడ్ లీగల్ డ్రామా %-% జానకి %ఎ జ/ం% స్టేట్ ఆఫ్ కేరళ' తెలుగు ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధంగా ఉన్న ఈ చిత్రం తెలుగు, తమిళం, మలయాళ, కన్నడ, హిందీ భాషలలో స్ట్రీమింగ్ కానుంది. సురేష్ గోపి, అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రల్లో నటించిన %జీ.నా.ఖ% మూవీకి ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహించగా.. కాస్మోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై %జీ%. ఫణీంద్ర కుమార్ నిర్మించారు. ప్రఖ్యాత న్యాయవాది డేవిడ్ అబెల్ డోనోవన్ (సురేష్ గోపి) సహాయంతో లైంగిక వేధింపుల నుండి బయటపడిన జానకి విద్యాధరన్ (అనుపమ పరమేశ్వరన్) చుట్టూ ఈ కథ తిరుగుతుంది. న్యాయం కోసం పోరాడుతున్న ఓ యువతి, న్యాయవాది చివరకు గెలిచారా? లేదా? అసలు జానకి జీవితంలో ఏం జరిగింది? న్యాయం కోసం చేయాల్సి వచ్చిన పోరాటం ఏంటి? అనే ప్రశ్నల్ని లేవనెత్తేలా ట్రైలర్‌ను కట్ చేశారు. ఈ చిత్రంలో గిరీష్ నారాయణన్ స్వరపరిచిన పాటలు, గిబ్రాన్ అద్భుతమైన నేపథ్య సంగీతం స్పెషల్ అట్రాక్షన్ కానున్నాయి. ఈ చిత్రానికి రెనదివే సినిమాటోగ్రఫీ అందించారు. ఈ ఆగస్టు 15న '%జీ.నా.ఖ -% జానకి %ఎ జం%. స్టేట్ ఆఫ్ కేరళ' ప్రత్యేక డిజిటల్ ప్రీమియర్‌ను జీ5లో మాత్రమే చూడండి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం, ఈ వీకెండ్‌ను ఉత్కంఠభరితమైన కోర్టు డ్రామాతో ఎంజాయ్ చేయండి.



## పచ్చిగా ఉందనుకునేరు.. పవర్‌ఫుల్ దివ్యౌషధం..

వెల్లుల్లిలో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి.. వెల్లుల్లి మన ఆహార రుచిని పెంచడమే కాకుండా.. ఇది అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉన్న సహజ సూపర్‌ఫుడ్ కూడా.. వెల్లుల్లిని ఉడికించి తిన్నా.. లేదా పచ్చిగా.. ఇలా ఎలా తిన్నా మంచిదే.. కానీ పచ్చి వెల్లుల్లి తినడం వల్ల మీకు మరిన్ని పోషకాలు లభిస్తాయని ఆయుర్వేద నిపుణులు చెబుతున్నారు. మీ రోగనిరోధక శక్తిని పెంచడం నుండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వరకు, ఇది మీ శరీరానికి మంచిదిగా చెబుతున్నారు. అందుకే.. మీ దినచర్యలో పచ్చి వెల్లుల్లిని చేర్చుకుంటే అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.వెల్లుల్లిలో విటమిన్లు, ఖనిజాలు, ఇతర పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. ఇది విటమిన్ సి, విటమిన్ బి6, మాంగనీస్, ఇతర పోషకాలకు మంచి వనరు. ఇది తక్కువ కేలరీలు కలిగి ఉంటుంది.. ఆరోగ్యానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఉదయాన్నే పచ్చి వెల్లుల్లి తినడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలుసుకోండి..

**వెల్లుల్లి రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది**

మీరు తరచుగా జలుబు, ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటే, పచ్చి వెల్లుల్లి మీకు సహాయపడుతుంది. ఇది బలమైన యాంటీ బాక్టీరియల్, యాంటీవైరల్ లక్షణాలను కలిగి ఉంటుంది.. ఇది మీ శరీరం వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. ఒక అధ్యయనం ప్రకారం, పచ్చి వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది మీ రోగనిరోధక శక్తిని పెంచుతుంది. హానికరమైన బ్యాక్టీరియాను దూరంగా ఉంచుతుంది. పోషకాహార నిపుణుల ప్రకారం.. వెల్లుల్లి క్రమం తప్పకుండా తినడం వల్ల జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్ల తీవ్రత తగ్గుతుంది.గుండె ఆరోగ్యం %-% రక్తపోటుకు ప్రయోజనకరంగా ఉంటుంది

అధిక రక్తపోటు సైలెంట్ కిల్లర్.. అయితే.. పచ్చి వెల్లుల్లి దానిని నియంత్రణలో ఉంచడంలో సహాయపడుతుంది. వెల్లుల్లి రక్త నాళాలను సడలించి రక్త ప్రసరణను మెరుగుపరుస్తుందని, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి. వెల్లుల్లి హృదయ సంబంధ సమస్యలను నివారించడంలో ప్రభావవంతంగా ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్‌ను స్థిరంగా ఉంచుతుంది.. తద్వారా మొత్తం గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

**శరీరాన్ని సహజంగా డీటాక్స్ చేస్తుంది**

మన శరీరం నిరంతరం ఆహారం, కాలుష్యం, ఇతర వనరుల నుండి విష పదార్థాలకు గురవుతూ ఉంటుంది. పచ్చి వెల్లుల్లి హానికరమైన పదార్థాలను బయటకు పంపడం ద్వారా మీ కాలేయాన్ని శుభ్రపరచడంలో సహాయపడుతుంది. ఇందులో సల్ఫర్ సమ్మేళనాలు కూడా ఉంటాయి. ఇవి హెవీ మెటల్ పాయిజనింగ్ నుంచి రక్షించాయి. కాలేయం, మూత్రపిండాలు వంటి అవయవాలకు జరిగే నష్టాన్ని తగ్గిస్తాయి.

**జీర్ణక్రియకు సహాయపడుతుంది**

ఆరోగ్యకరమైన ప్రేగు మొత్తం ఆరోగ్యానికి చాలా ముఖ్యం. వెల్లుల్లి జీర్ణక్రియను మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఇది జీర్ణ ఎంజైమ్‌ల ఉత్పత్తిని పెంచుతుంది, ఇది మీ శరీరం ఆహారాన్ని మరింత సమర్థవంతంగా జీర్ణం చేసుకోవడానికి



సహాయపడుతుంది. అలాగే, దాని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు హానికరమైన గట్ బాక్టీరియాను నియంత్రణలో ఉంచుతాయి. మంచి బ్యాక్టీరియా పెరుగుదలకు మద్దతు ఇస్తాయి.

**క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది**

డాక్టర్ బన్సాల్ ప్రకారం.. వెల్లుల్లిలో ఫ్రీ రాడికల్స్‌తో పోరాడే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఫ్రీ రాడికల్స్ కణాల నష్టం.. వృద్ధాప్యానికి కారణమవుతాయి. పచ్చి వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కడుపు.. కొలొరెక్టల్ క్యాన్సర్ వంటి కొన్ని క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చని పరిశోధనలు చెబుతున్నాయి. ఇది కణ ఉత్పరివర్తనను నిరోధిస్తుంది. కణితి పెరుగుదలను నెమ్మదిస్తుంది.

**పచ్చి వెల్లుల్లిని ఎలా తినాలి..**

పచ్చి వెల్లుల్లి రెండు రెబ్బలను ఉదయాన్నే తింటే చాలా మంచిది.. అయితే.. పచ్చి వెల్లుల్లి ఘాటైన రుచి మీకు నచ్చకపోతే.. ఈ చిట్కాలను అనుసరించండి. దానిని కోసి లేదా చూర్ణం చేసి తినడానికి ముందు 10 నిమిషాలు అలాగే ఉంచండి. ఇది అల్లిసిన్ మొత్తాన్ని సక్రియం చేస్తుంది. ఘాటైన రుచిని సమతుల్యం చేయడానికి తేనెతో కలపండి. తేలికపాటి రుచి కోసం స్మూతీలు లేదా సలాడ్లలో జోడించండి.

## కలబంద జెల్‌ను డైరెక్ట్ తలకు పెడితే ఏమవుతుందో తెలుసా..?



కలబంద అనేది మన ఇళ్లలో కనిపించే ఒక సాధారణ మొక్క. దీనికి అనేక ఔషధ గుణాలు ఉన్నాయి. పురాతన కాలం నుండి జుట్టు, అందం కోసం దీనిని బాగా ఉపయోగిస్తారు. కలబంద జెల్‌లో విటమిన్లు %ూ, జ, జు, దీ%12, ఫోలిక్ ఆమ్లం, అమైనో ఆమ్లాలు, కొవ్వు ఆమ్లాలు, ఎంజైమ్‌లు ఉంటాయి. ఇది సహజ శోథ నిరోధక, యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కూడా కలిగి ఉంటుంది. కానీ జుట్టు పెరుగుదలకు కలబందను సరిగ్గా ఎలా ఉపయోగించాలో.. జెల్‌ను నేరుగా మీ తలకి అప్లై చేసినప్పుడు, అది జుట్టు పెరుగుదలకు ఎలా తోడ్పడుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం..మంటను తగ్గిస్తుంది:

చుండ్రు లేదా ఇతర కారణాల వల్ల మీ నెత్తి దురద, పొరలుగా ఉంటే కలబంద బాగా సహాయపడుతుంది. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు అద్భుతంగా పనిచేస్తుంది

**శుభ్రపరచడం:**

కలబంద చర్మ కణాలను సున్నితంగా తొలగిస్తుంది. ఇది మీ నెత్తి నుండి అన్ని విష పదార్థాలను తొలగిస్తుంది.రక్త ప్రసరణ:

మీ తలపై కలబందను మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ పెరుగుతుంది. దీని అర్థం జుట్టు పెరుగుదలలో కీలకమైన మీ జుట్టు కుదుళ్లకు ఎక్కువ ఆక్సిజన్, పోషకాలు అందుతాయి.

**జుట్టు తిరిగి పెరగడానికి..**

మీరు ఒత్తిడి, చుండ్రు లేదా ఇతర కారణాల వల్ల జుట్టు రాలడాన్ని ఎదుర్కొంటుంటే.. కలబంద కచ్చితంగా సహాయపడుతుంది. ఇది మీ జుట్టు మూలాలను బలోపేతం చేస్తుంది. కొత్త జుట్టు పెరగడానికి బాగా సహాయపడుతుంది. జన్యుసమస్యల వల్ల జుట్టు రాలితే కలబంద పెద్దగా ప్రభావం చూపించకపోవచ్చు. కానీ కలబంద ఇప్పటికీ మీ తల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది. మీరు వారానికి రెండు లేదా మూడు సార్లు కలబందను ఉపయోగిస్తే మంచి ఫలితాలు ఉంటాయి.

**దుష్ప్రభావాలు ఉన్నాయా?**

కలబంద సాధారణంగా చాలా మంచిది. కానీ మీరు దీన్ని ఇంతకు ముందు ఎప్పుడూ ఉపయోగించకపోతే ముందుగా ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం ముఖ్యం. ఇది అలెర్జీలను నివారించడానికి సహాయపడుతుంది. వీలైతే ఎల్లప్పుడూ తాజా కలబందను వాడండి.

## గౌతమ్ గంభీర్ సంచలన నిర్ణయం.. టీమిండియాకు లేటెస్ట్ సెన్సేషన్ సిరాజ్ దూరం ?

ఇంగ్లాండ్‌తో ఇటీవల ముగిసిన టెస్ట్ సిరీస్‌లో భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ తన అద్భుతమైన బౌలింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్‌లో మొత్తం 23 వికెట్లు తీసి అత్యంత విజయవంతమైన బౌలర్‌గా నిలిచాడు. ముఖ్యంగా ఓవల్ టెస్టులో అతను తీసిన 9 వికెట్లు భారత్‌కు థ్రిల్లింగ్ విజయాన్ని అందించాయి. ఇప్పుడు భారత జట్టు బ్రేక్ తర్వాత సెప్టెంబర్ 2025లో మైదానంలోకి దిగనుంది. అయితే, సిరాజ్ ఆ జట్టులో ఉంటాడా లేదా అనేది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. టీమ్ ఇండియా ఇప్పుడు సెప్టెంబర్‌లో జరిగే ఆసియా కప్ 2025లో ఆడనుంది. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. అయితే, ఈ టోర్నమెంట్‌లో సిరాజ్ ఉంటాడా లేదా అనేది ఒక సస్పెన్స్. మహ్మద్ సిరాజ్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 44 వన్డేలు, అనేక టెస్ట్ మ్యాచ్‌లలో తన సత్తా చాటాడు. కానీ, టీ20 ఫార్మాట్‌లో మహమ్మద్ సిరాజ్‌కు సరైన అవకాశాలు లభించడం లేదు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా వచ్చిన తర్వాత, జట్టులో చాలా మార్పులు జరిగాయి. ముఖ్యంగా యువ ఆటగాళ్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. అందువల్ల, అనుభవజ్ఞులైన ఆటగాళ్లకు, ముఖ్యంగా సిరాజ్ లాంటి వారికి టీ20లలో అవకాశాలు తగ్గుతున్నాయి. గంభీర్ మూడు వేర్వేరు ఫార్మాట్లకు వేర్వేరు జట్లను తయారు చేయాలని భావిస్తున్నాడు. ఈ వ్యూహంలో భాగంగా, టెస్ట్, వన్డే ఫార్మాట్లలో సిరాజ్‌కు స్థానం పక్కా అయినప్పటికీ, టీ20 ఫార్మాట్‌లో అతనికి చోటు దక్కే అవకాశం తక్కువగా ఉందని తెలుస్తోంది.మహమ్మద్ సిరాజ్ తన టీ20 కెరీర్‌లో ఇప్పటివరకు 16 మ్యాచ్‌లు ఆడి 14 వికెట్లు తీసుకున్నాడు. ఈ మ్యాచ్‌లలో అతని ఎకానమీ రేటు 7.79గా ఉంది. అతను 2024లో టీ20 ప్రపంచకప్ గెలిచిన భారత జట్టులో సభ్యుడు కూడా. ప్రపంచకప్‌లో కొన్ని కీలక మ్యాచ్‌లలో అతను జట్టులో కూడా ఉన్నాడు. టీ20 ప్రపంచకప్‌లో సిరాజ్ అనుభవం, పెద్ద మ్యాచ్‌లలో రాణించే అతని సామర్థ్యం అతనిని జట్టులో కొనసాగించడానికి కొన్ని బలమైన కారణాలు.



అయితే, గంభీర్ యువకులకు ప్రాధాన్యత ఇస్తుండటంతో, సిరాజ్ భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది.సెప్టెంబర్ 2025లో జరగనున్న ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో ఆడనున్నారు. ఈ టోర్నమెంట్‌కు టీమిండియా సెలక్షన్ సమయంలో సిరాజ్ ఎంపికపై పెద్ద చర్చ జరగనుంది. గంభీర్ అతనిని పక్కన పెడతాడా, లేక అనుభవానికి ప్రాధాన్యత ఇస్తాడా అనేది ఆసక్తికరంగా మారింది. క్రికెట్ అభిమానులంతా ఈ విషయంపై ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..